



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 30-8-2025 పేజీలు : 24




- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో
# పుష్కలంగా అవకాశాలు

**విశాఖపట్నం, ఆగస్టు 29, రీజనల్ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ (తరువాయి 2వ పేజీలో)

## విశాఖ బీచ్‌లో
# డబుల్ డెక్కర్

హాప్ ఆన్ హాప్ అఫ్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు





**విశాఖపట్నం, ఆగస్టు 29,రీజనల్ బ్యూరో:** విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి (తరువాయి 2వ పేజీలో)

## ఋషికొండ ప్యాలస్‌పై
# తొలగిన మబ్బులు



### ఋషికొండ ప్యాలెస్‌పై మంత్రుల కమిటీ

ఋషికొండ ప్యాలెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో మంత్రి కందుల దుర్గేష్, మంత్రి పయ్యావుల కేశవ్, విశాఖ ఇన్చార్జి మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి ఉన్నారు.

7వ పేజీలో

### కార్యకర్తల్లో జోష్ తగ్గింది

### విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!



- సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు
- భవిష్యత్ లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది
- ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది
- 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

2వ పేజీలో

## ఆరోపణలుఉన్న అధికారులకే
# అందలం..!!

- పోలీసు శాఖలో పోస్టింగులపై రగడ
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సీనియర్లు
- సీపీ నిర్ణయాలపై అసహనం
- తప్పు చేస్తున్న సీఐలపై చర్యలు శూన్యం!!



**మేజర్ న్యూస్:క్రైం బ్యూరో**

విశాఖ పోలీసు శాఖను ప్రక్షాళన చేసే దిశగా ప్రయత్నం చేస్తున్న సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ పై అనేక ఒత్తిళ్లు వస్తున్నాయి. ముఖ్యంగా రాజకీయ నేతల నుంచి తీవ్ర ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా పోలీసు శాఖలో పోస్టింగులు విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కావలసిన పోలీస్ అధికారులను తమ స్టేషన్ పరిధిలో వేయాలని సూచించడంతో సిపికి తలనొప్పిగా మారిందని ప్రచారం జరుగుతుంది. ఈ సీపీ వచ్చినప్పటి నుంచి గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో ఇప్పటికి (తరువాయి 2వ పేజీలో)




# విశాఖ బీచ్ లో డబుల్ డెక్కర్ బస్సులు

## హాప్ ఆన్ హాప్ అఫ్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ.500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250/- లకే 24 గంటల పాటు హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు.

రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు.

**మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ**

మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హెూంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వివిఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

**విశాఖపట్నం, ఆగస్టు 29, రీజనల్ బ్యూరో:** విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్ లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను లోకేష్ రోబో సాయంతో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీవల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులును టెక్నాలజీ సాయంతో చేయవచ్చు.మారుతున్న కాలానికి అనుగుణంగా మన కరిక్యులమ్ లో మార్పులు రావాలని లోకేష్ పిలుపునిచ్చారు.ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి. చంద్రంపాలెం స్కూల్ లో విద్యార్థులు ఏఐ వినియోగించి నీటిని మొక్కలకు ఏవిధంగా అందిచవచ్చో చూపించారు.

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు నాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా. నేను మంత్రి అయినప్పుడు విద్యాశాఖలో సరైన సమాచారం కూడా లేదు. ఎన్ని స్కూల్స్ ఉన్నాయో, ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో, ఎంతమంది పిల్లలు ఏ స్కూల్ లో చదువుతున్నారు, ఎవరు చదువుతున్నారో కూడా తెలియదు. అక్కడి నుంచి మనం ప్రయాణం ప్రారంభించి ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం అని లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ కు ఏపీలో పుష్కలంగా అవకాశాలు

**మొదటిపేజీ తరువాయి**

మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అలాగే అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్ల పై దృష్టి పెడుతున్నామని సీఎం తెలిపారు. మరోవైపు భారత్ లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్ గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఆరోపణలుఉన్న అధికారులకే అందలం..!!

**మొదటిపేజీ తరువాయి**




ముగ్గురు సీఐలు మారాల్సి వచ్చింది.వారిని ఎందుకు మార్చాల్సి వచ్చిందో తెలియని పరిస్థితి.సక్రమంగా విధులు నిర్వహిస్తున్న సిఐల పై బదిలీ వేటుతో వేరే స్టేషన్లు పంపించడం జరుగుతుంది. అయితే ఇక్కడ గోపాలపట్నం పోలీస్ స్టేషన్ కు వచ్చే సరికి స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు సీఐలను మార్చాల్సి వచ్చిందని ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. సిపి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గోపాలపట్నం పోలీస్ స్టేషన్ కు ముగ్గురు సిఐలు మారా రంటే దీని వెనుక రాజకీయ కోణం ఉందనే విమర్శలు వస్తున్నాయి.అలాగే గతంలో ఏసీబీకి దొరికి చాలా ఏళ్లు పోస్టింగ్ లేకుండా ఉన్న ఒక సీఐ కి కూడా పోస్టింగ్ ఇవ్వడం పట్ల విమర్శలు వచ్చి పడుతున్నాయి.ఇందులో పిసిఆర్ నుండి గాజువాక ట్రాఫిక్ కు పోస్టింగ్ ఇచ్చిన సీఐకే మాత్రం ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది!! ఆయన సహచరులే ఆయనపై గతంలో చాలా ఆరోపణలు చేసినట్లు ప్రచారం కూడా ఉంది.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐ ల పై మాత్రం సిపి సవతి ప్రేమ చూపించడం పై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.రాజకీయ ఒత్తిళ్లకు గురై సిపి నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎప్పుడు కిందిస్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ ఆరోపణలు ఉన్న అధికా రులు పై తీసుకోవడం లేదని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

**సిఐలకు పోస్టింగులు..**

గాజువాక ట్రాఫిక్ లో ఉన్న పి. కోటేశ్వరరావుకు సిటీసి కి పోస్టింగ్ ఇచ్చారు.అలాగే పిసిఆర్ లో ఉన్న ఎస్కే హుస్సేన్ కు గాజువాక ట్రాఫిక్ లో పోస్టింగ్ ఇచ్చారు.సిటిసి లో ఉన్న లంక సన్యాసినాయుడుకు గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ లో పోస్టింగ్ ఇచ్చారు.అదేవిధంగా గోపాలపట్నం లా అండ్ ఆర్డర్లో ఉన్న ఎన్. వి. ప్రభాకరరావుకు పిసిఆర్ కు తరలించారు.

# జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 06 వినతులు



విశాఖపట్నం ఆగస్టు 29 మేజర్ న్యూస్ : మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 06 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశం మందిరం లో నందు సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న PGRS కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 06 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 03, 3వ జోన్ కు 01, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు.




# ఘనంగా గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు

- తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులు గిడుగు రామమూర్తి పంతులు
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** తెలుగు భాష సంస్కర్తల్లో గిడుగు రామమూర్తి అగ్రగణ్యులు అని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుభాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాతృభాషను మరువకూడదన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభాషా సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచారన్నారు. వాడుకభాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ



కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గా నగర్ కాలనీలో పర్యటించిన ఎండిఓ

సూర్య ఎఫెక్ట్

### సూర్య కథనానికి స్పందన

**రావికమతం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక పంచాయతీ శివారు దుర్గానగర్ కాలనీలో ఎండిఓ సీతారామస్వామి గురువారం



పర్యటించారు.. ఇంటి పన్ను వసూలుకు ఏడాదికి ఒకసారి మాత్రమే కనబడుతున్న పంచాయతీ సిబ్బంది శీర్షికన నేటి దినపత్రిక సూర్యలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన కాలనీ మొత్తాన్ని కలియ తిరిగేరు. ఈ సందర్భంగా ఇక్కడ పారిశుధ్య పనులు పుసే లేదని , డ్రైనేజీలు లేవని, విద్యుత్ దీపాలు వెలగవని, నెలకు ప్రతి ఇంటి యజమాని 50 రూపాయలు చెల్లిస్తేనే త్రాగు నీటి సరఫరా ఉంటుందని మహిళలు ఎండిఓ దృష్టికి తీసుకు వచ్చారు. రేషన్ సరుకులకు గొల్లపాలెం వెళుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూడా తెలియజేశారు. మరుపాక పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న తమగోడు పట్టించుకోనందున తమ కాలనీకి కలిపి ఉన్న రావికమతం పంచాయతీలో దుర్గా నగర్ ను విలీనం చేయాలని మహిళల కోరారు. దీనికి స్పందించిన ఆయన పంచాయతీ కేంద్రానికి ఈ కాలనీ దూరంగా ఉన్నందున రావికమతం పంచాయతీలో విలీనం చేయాలని ప్రతిపాదన తయారు చేయాలని మరుపాక పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులు కూడా తెలియజేస్తానని విలేఖరులకు తెలిపారు.

## డ్రోన్ సహాయంతో పటిష్ట నిఘా



**నర్సీపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ శివారు ప్రాంతాలైన, నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలో గల నెల్లిమెట్ల, గబ్బాడ, రావణాపల్లి, ఏటి గైరంపేట శివారు ప్రాంతాల్లో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఎస్సై రాజారావు సిబ్బందితో కలిసి డ్రోన్ సహాయంతో పటిష్టమైన తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. డ్రోన్ పర్యవేక్షణలో అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ డ్రోన్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. అసాంఘిక కార్యక్రమాలు జరిగే నిర్మానుష్య ప్రాంతాలలో నిఘా పెంచడం జరిగింది. డౌనూరు చెక్ పోస్ట్ పరిసర ప్రాంతాల్లో, గంజాయి రవాణా చేసే ప్రత్యామ్నాయ మార్గాల్లో డ్రోన్ సహాయంతో తనిఖీలు చేపట్టడం జరిగింది. అనుమానిత వాహనాలను ముమ్మరంగా చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేయడం జరిగింది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు.

### కొత్తూరు పంచాయతీ కార్యాలయాన్ని

## సందర్శించిన కృష్ణ తేజ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అనకాపల్లి జిల్లాలో గల కొత్తూరు పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖలో అమలు జరుగుతున్న ఆన్ లైన్ (స్వర్ణ పంచాయితీ)ఇంటి పన్నుల వసూళ్లపై కార్యదర్శి సుభాష్, బిల్ కలెక్టర్ దాసరి అప్పారావులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పంచాయతీలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. కమిషనర్ వెంట డిపిఓ సందీప్ ,డివిల్డిఓ మంజులవాణీ, ఎండిఓ రాము తదితరులు ఉన్నారు.

# భూ కబ్జాకు యత్నించిన వైసిపి నాయకులుపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

### వీరిలో వెన్నెల పాలెం సర్పంచ్‌తో సహా ఏడుగురు

**పరవాడ, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** భూ వివాదంలో ప్రతీకారంతో రెచ్చిపోయిన గ్యాంగ్ బలవంతంగా దౌర్జన్యంతో భూ కబ్జాకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. చివరకు కోర్టు జోక్యంతో పరవాడ పోలీసులు సర్పంచ్ తో సహా ఏడుగురుపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెన్నెలపాలెం గ్రామానికి చెందిన కొండూరు దేముడు 2023 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 17వ తేదీన సాయంత్రం ఏడు గంటలకు తన చేలోకి వెళ్తుండగా వెన్నెల అప్పలనాయుడు, వెన్నెల దినేష్, వెన్నెల అప్పారావు మరో నలుగురితో కలిసి అడ్డగించి బలవంతంగా సమీప పొలాలలోకి ఎత్తుకెళ్లి ఖాళీ స్టాంప్ పేపరు, తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకునేందుకు ప్రయత్నించారనీ అన్నారు. దీనిని తాను తీవ్రంగా వ్యతిరేకించిన తన మెడ పై వెన్నెల అప్పారావు కత్తిని పెట్టి సంతకాలు పెట్టకుంటే చంపుతామని బెదిరించినట్టు ఆ సమయంలోనే పరవాడ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అయితే అప్పట్లో పరవాడ పోలీసులు కేసు నమోదు చేయలేదు అన్నారు. అనంతరం అదే నెల 29వ తేదీన అనకాపల్లి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని అయినా ఫలితం లేకపోవడంతో. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనను బలవంతంగా ఎత్తుకెళ్లి ఖాళీ స్టాంపు పేపర్లపై సంతకాలు తీసుకొనేందుకు చేసిన ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిని సైతం బైకంపితులను చేశారని తెలిపారు. వెన్నెల పాలెం సర్పంచ్ అయినా వెన్నెల అప్పారావు అప్పట్లో అధికార పార్టీ నాయకుడిగా ఉండటంతో పోలీసులు చర్యలు చేపట్టలేదని పేర్కొంటూ అనకాపల్లి 11వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కేసు వేశానన్నారు. వెన్నెల అప్పలనాయుడు, వెన్నెల దినేష్ తమకి మధ్య అనకాపల్లి 3వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఒరిజినల్ సూట్ 295/2025 పర్మినెంట్ ఇంజక్షన్ కోసం వివాదం నడుస్తుందన్నారు. ఈ భూ వివాదంతో కక్షపెంచుకున్న గ్యాంగ్ తమ నుంచి బలవంతంగా సంతకాలు తీసుకునే ప్రయత్నం చేశారని కోర్టులో నివేదించామని అన్నారు. దీనిపై అనకాపల్లి 11వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సిఆర్పిసి సెక్షన్ 156 (3) ప్రకారం కేసు నమోదు చేయాల్సిందిగా పరవాడ పోలీసులను ఆదేశించారనీ. కోర్టు ఉత్తర్వులు పై పరవాడ పోలీసులు క్రైమ్ నెంబర్ 221/2025 తో ఏడు సెక్షన్ల కింద ఏడుగురుపై కేసు నమోదు చేసి కోర్టుకు నివేదించారనీ అన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులో పై ముగ్గురితోపాటు పైలా సన్యాసిరావు, వెన్నెల సింహాద్రి, వెన్నెల మహేష్, పైల సత్యనారాయణ లు ఉన్నారని తెలిపారు.

### ఆర్కే మోడల్ స్కూల్లో

## తెలుగు భాష దినోత్సవ వేడుకలు

**పరవాడ, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెదముషిడివాడ ఆర్కే మోడల్ స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తెలుగు కవి, స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో




జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగు భాష సంస్కృతిని చాటి చెప్పిన రామ్మూర్తి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హెచ్ మల్లిక మాట్లాడుతూ చిన్నారులు తెలుగు పద్యాలు యొక్క భావాలు, తె సుకోవాలని సూచించారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజలు వాడుక భాషలోకి తీసుకువచ్చి, దేశ భాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన వ్యక్తి గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు టీచర్ ఏ జోష్నా, ఉపాధ్యాయులు ఎం శైలజ ,బి మంగ తదితరులు పాల్గొన్నారు.




## 69 ఎకరాల్లో అదనంగా ఆక్వా కల్చర్ : కలెక్టర్



**విజయనగరం ఆగస్ట్ 29, మేజర్ న్యూస్ :** జిల్లాలో 69 ఎకరాల్లో అదనంగా ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం 200 ఎకరాల్లో ఆక్వా సాగు అవుతున్నదని, ఆక్వాకల్చర్ సాగు జిల్లాలో విస్తృతం చేయు నిమిత్తం గజపతినగరం,బొండపల్లి మండలాల్లో అదనపు ఎకరాలకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు. జిల్లా లో ఆక్వా సాగు పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా లో సుమారు 7900 చెరువులు ఉన్నాయని సొసైటీలతో సంప్రదించి ఎక్కువ విస్తీర్ణం లో ఆక్వా సాగుకు కృషి చేయాలని అన్నారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరానికి స్పందన



**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** పట్టణంలోని రుంకాన వీధి శ్రీ దత్త సాయి మందిరం కార్యనిర్వాహకులు తంగుడు రామకృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక శ్రీవత్స హోమియోపతి వైద్య నిపుణులు మీసాల ఉషశ్రీ పర్యవేక్షణలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం శుక్రవారం మందిరంలో నిర్వహించారు. వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రోగులకు ఉచిత వైద్యంతో పాటు హోమియోపతి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

### పింఛన్లు అప్పీలు దాఖలు చేయని వారికి

## ఈ నెల పింఛన్లు లభ్యం కాదు



**బాడంగి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పింఛన్లు అప్పీల్స్‌పై ఇప్పటి వరకు మొత్తం 151 మంది లబ్ధిదారులు తమ అప్పీల్స్ దాఖలు చేశారు. ఇంకా 8 మంది లబ్ధిదారులు అప్పీల్ దాఖలు చేయాల్సి ఉంది వారు తప్పనిసరిగా త్వరగా ఆపిల్ చేసుకోవాలని లేనియెడల వారికి ఈనెల పింఛన్లు లభ్యం కాదు అని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు 269 పింఛన్లు తిరస్కరించబడగా, వాటిలో 70 పింఛన్లు వృద్ధాప్య పింఛన్లుగా మార్పు చేయబడ్డాయి. అలాగే 40% వికలాంగత్వం కలిగిన 40 మందికి తాత్కాలిక సదరన్ ఆధారంగా పింఛన్లు మంజూరయ్యాయి.దీంతో ఇప్పటికీ 159 మంది పింఛనుదారులు మాత్రమే అప్పీల్ చేసుకోవాల్సిన అవసరం ఉండగా వారిలో 151 మంది ఇప్పటికే దాఖలు చేశారు. మిగిలిన 8 మంది తప్పనిసరిగా అప్పీల్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అప్పీల్ చేయని వారు ఈ నెల నుంచి పింఛన్లకు అర్హులు కాబోరని స్పష్టంగా ఆయన తెలియజేశారు,కావున అర్హులైన మిగతా లబ్ధిదారులు వెంటనే తమ అప్పీల్స్ దాఖలు చేయాలని ఆయన కోరారు.

## పాములు వలసలో అన్న సమారాధన



**తెర్లాం, ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాములవలస గ్రామంలో గణపతి భక్తజన బృందం నిర్వాహకులు అన్న సమరాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .సుమారు 500 మంది మందికి అన్న సమారాధన ఏర్పాటు చేసి తమ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించుకున్నారు. వినాయకుని చవితి రోజునే మండపంలో ప్రతిష్టించి మూడు రోజుల కార్యక్రమంలో అన్న సమారాధనతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని కూడా నిర్విఘ్నంగా కొనసాగించారు. పల్లె పల్లెలో గణనాథున బొమ్మలు కొలువుదీరే నిమజ్జనం కోసం ఆయా గ్రామాల్లో నిర్వాహకులు అని ఏర్పాటు చేసుకొని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

## వెలగని వీధి లైట్లు.. పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు





**లక్కవరపు కోట, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండలంము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లోని బి సి కాలనీ లో పలు చోట్ల వీధి లైట్లు కొన్ని నెలలు గా వేగడం లేదని ఈ విషయం పంచాయతీ కార్యదర్శి కీ ఎన్ని సార్లు తెలియజేసినా కనీసం పట్టించుకోవడం లేదని ఎవరో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ద్వారా ఈ వీధి లైట్లు వేయిస్తున్నారని అతనికి నచ్చినట్లు లేదా ఇష్టం వచ్చి న ప్రాంతం లో మాత్రమే లైట్లు వేస్తూ మిగిలిన చోట వేయడం లేదని కాలనీ వాసులు అంటున్నారు పన్నులు వసూలు మాత్రం ముక్కు గుద్ది వసూలు చేస్తున్నారని పారిశుద్యం వీధి లైట్లు కొళాయి రిపేర్ వంటి పనులు మాత్రం సకాలంలో చేయడం లేదని ఆలాగే వీధి కుక్కల బెడద పై కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు వీధి లైట్ల కోసం ప్రతి పంచాయతీ కీ జే ఎల్ ఎం గ్రేడ్ 2 ని నియమించినప్పటికి ప్రవేటు ఎలక్ట్రీషియన్ ద్వారా ఈ లైట్లు వేయించడం వలన ఈ సమస్య వస్తుంది అని ఎక్కడెక్కడ లైట్లు వెలగ లేదు ఎందుకు వెలగడం లేదు ఎక్కడ చెత్త పేరుకు పోయింది అనేది సంబందించిన కార్యదర్శి ఎప్పటికప్పుడు తెలుసుకొనే ప్రయత్నం చేయాలి కానీ ఇక్కడ అటు అధికారులు గాని నాయకులు గాని అటువంటి ప్రయత్నం చేయక పోవడం పట్ల కాలనీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు కాలనీ లోని చెత్త ఊడ్చి దగ్గర లోని చెరకు కాటా సమిపంలో ఇళ్ళకి దగ్గర లో డంప్ చేస్తున్నారని ఇలా ఎవరికీ నచ్చినట్లు పంచాయతీ లో పనులు చేస్తున్నారని ఈ సమస్య ల పై మండల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా నిర్వహించిన భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలు



**రామభద్రపురం. మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీ వి.గోపాల నాయుడు నిర్వహించారు. ఇది ఇద్దరు ప్రముఖుల పుట్టిన గొప్ప దినమని, వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపిన గిడుగు, హాకీలో ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన క్రీడాకారుడు ధ్యాన్చంద్ల సంస్మరణమని తెలిపారు. గిడుగు వెంకట రామమూర్తి మాట్లాడేది రాసేది ఒకటే భాషగా ఉండాలని, రాతలు గ్రాంథికం, మాట్లాడినప్పుడు వాడుకు భాష రెండు వేరువేరుగా రాయవలసిన అవసరం లేదని ఉద్యమాన్ని నిర్వహించారని పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, కవి, రచయిత కె. దాలి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి ఆర్. ప్రభాకరరావు, పిడి శ్రీమతి డి శ్రీదేవి, పి ఈ టి రామారావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిట్కో చైర్మన్ వేముల అజయ్ కుమార్‌ను కలిసిన కోట్ల



**పూసపాటి రేగ, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** రాష్ట్ర టిట్కో చైర్మన్ ను జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ నాయకుడు కోట్ల రఘు విశాఖపట్నం నోవ్ హోటల్‌లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖపట్నంలో జనసేన పార్టీ ప్లీనరీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలిస్తున్న అజయ్ కుమార్ నొవే హోటల్‌లో బస చేశారు. అందులో భాగంగా అజయ్ కుమార్‌ను రఘు మర్యాదకు పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి తో పాటు జనసేన పార్టీ బోలోపేతానికి తీసుకుంటున్న చర్యలపై రఘు అజయ్ కుమార్‌తో చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం చేసే విధంగా కలిసికట్టుగా పార్టీని ఏక తాటిపై నడిపిస్తున్నట్లు ఈ సందర్భంగా రఘు అజయ్ కుమార్‌కు వివరించారు.


ఆర్.సి. నెం.190/2015-ఎ1, తేది:29-08-2025, పాలకొండ నగర పంచాయితీ

**బహిరంగ వేలం ప్రకటన (Re-Auction)**

పాలకొండ నగర పంచాయితీకి సంబంధించి ఎలక్ట్రికల్ ఫ్యూజ్ కాల్ ఆఫీసు దగ్గర గల దుకాన సముదాయములో గల 11 షాపుల్లో షాపు నెం:1, 3, 4, 5, 6 & 7 గల షాపులను మూడు సం.లు కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను తేది:05-09-2025 నాడు ఉదయం గం.11.00లు నుండి నగర పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఈ దిగువ సంతకముదారు సమక్షంలో గానీ లేదా వారి అనుమతి పొందిన అధికారి సమక్షంలో గానీ బహిరంగ వేలం నిర్వహించబడును.

| వేలం వివరము | సర్కారువారి పాటగా నిర్ణయించబడిన మొత్తం | ధరావత్తు |
|---|---|---|
| షాపు రూములు (6 నెం.లు) | రూ.2,978/- (షాపు ఒక్కింటికి ప్రారంభ ధర) | రూ.2,900/- |

పైన తెలిపిన వివరములు ప్రకారం బహిరంగ వేలం నిర్వహించుబడును, వేలంలో పాల్గొనదలచిన వారు తేది:04-09-2025 సాయంత్రంలోగా రూ.50,000/-లు విలువకు తక్కువ లేకుండా సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు నోడ్యూస్ సర్టిఫికెట్ సమర్పించవలెను, షాపుల వేలంపాటలో ఖరారుకాబడిన అద్దె రేటు ననుసరించి మూడు నెలలు అద్దెను (18% GST అదనం) డిపాజిట్టుగా చెల్లించవలసియున్నది, నగర పంచాయితీకి బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు, ఇతర వివరములకు కార్యాలయ పనివేళలలో సంబంధిత విభాగ అధికారులను నేరుగా సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమిషనర్
పాలకొండ నగర పంచాయితీ

# వెల్లువలా ప్రజా సమస్యలు

## గత పాలకుల వైఫల్యం కారణంగానే

**కోటబొమ్మాళి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** శుక్రవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యం కారణంగానే వెల్లువలా ప్రజా సమస్యలు పెద్దఎత్తున వస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. గ్రామాల్లో రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంబాలను తొలగించేందుకు అధికారులు డబ్బులు కట్టమంటున్నారని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. తల్లికి వందనం, అన్నాదాత శుఖీభ పథకం నిధులు తమ ఖాతాల్లో జమ కాలేదని మంత్రి వర్యులకు వివరించారు.రెండో విడతలో జమచేయడం జరిగిందని తెలిపారు. పలువు అధికారులు మంత్రి వర్యులకు మర్యాద పూర్వకంగా కలిసారు.



విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష : నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు ఇబ్బందులు తలెత్తు తున్నప్పుడు విద్యుత్ స్తంభాలు తొలగించాలని సూచించారు. ప్రజలనుంచి వస్తున్న విద్యుత్ సమస్యల ఫిర్యాదు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈ, ఎఈలు పాల్గొన్నారు.




# జీడిపప్పు రైతుల ఆర్థిక అభివృద్ధికి భరోసా

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** జీడిపప్పు రైతుల ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జీడీ రైతులకు భరోసా ఇచ్చారు. పలాస ప్రాంతం జీడిపప్పుకు కేంద్ర ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ అధ్యక్షతన జీడి రైతులు, బయర్స్, ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులుతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీడిపప్పు రైతులకు సరైన ఆదాయం రాబట్టే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, జిల్లాలోని బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రైతులకు సులభ రుణ సదుపాయాలు కల్పించాలని, డిఆర్డిఏ ద్వారా సబ్సిడీలు మరియు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా హార్టికల్చర్ శాఖ ద్వారా ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా కఠిన పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్లకు విద్యుత్ శాఖతో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా 20 కిలోవాట్స్ లోడ్ కంటే తక్కువ ఉన్న యూనిట్లకు ట్రాన్స్ఫార్మర్ అవసరం లేకుండా సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిపప్పు బైప్రొడక్ట్సను ఉపయోగించి రైతులకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలను కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన మోడల్ ఫార్మ్సను పరిశీలించి, వాటి అనుభవాలను జిల్లాలో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. “మన జిల్లాలో జీడిపప్పు రైతులు మరింత లాభం పొందేలా, ప్రాసెసింగ్ యూనిట్లు బలోపేతం అయ్యేలా, విలువ ఆధారిత ఉత్పత్తులు పెరిగేలా జిల్లా పరిపాలన యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎఫ్ పి ఒ గా ఏర్పడి ముందుకు వస్తే 75% సబ్సిడీ కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యంగా దళారీ వ్యవస్థ లేకుండా చూడాలని, మధ్యవర్తుల నుండి ఋణం పొందవద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ అధికారి ఆర్ వి వి ప్రసాద్, డిఆర్డిఏ పిడి పి.కిరణ్ కుమార్, ఇండస్ట్రీస్ జిఎం జిఎం.శ్రీధర్, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసరావు, ఎల్ డి ఎం ఎం.సూర్య కిరణ్, శ్రామిక శాఖ ఉప కమిషనర్ కే దినేష్ కుమార్, ఏపీపీడీసీఎల్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, జీడి రైతులు, బయ్యర్స్ , ప్రాసెసింగ్ యూనిట్ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం అదనపు గదులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అందులో భాగంగానే పిఎం- ఉష నిధులు కింద సుమారు 4. 25 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. డిగ్రీలో బి ఏ, బీకాంతో పాటు కొత్త కోర్సులు మంజూరుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆధునిక హంగులతో ఏడాదిలోపు నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని క్లాస్ వన్ కాంట్రాక్టర్ పీవీఎస్ సూర్యనారాయణకు ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 16 వేల టీచర్ పోస్టుల్లో భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల కింద పెన్షన్ పెంపుదల, ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా రుణాలు, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తమ్మినేని రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మా మాధవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళి, ఎన్ని శ్రీదేవి, డాక్టర్ సుధాకర్, పైడి సుగుణ, కాంట్రాక్టర్ పివీఎస్ సూర్యనారాయణ, కూన ఆంజనేయులు, పాతిన రమణ,అన్నెపు సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రామకృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరు పేరు మార్చండి...



**మెలియాపుట్టి, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం పడ్డ పంచాయితీ పరిధి లో ఉన్న సాని పాలెం గ్రామం పేరును రామయ్య పాలెం గా పేరు మార్పు చేయాలని కోరుతూ తాసిల్దార్ బి .పాపారావుకు గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తమ స్వస్థలం సానిపాలెం తెలియజేయడానికి ఇబ్బందికి పడుతున్నామన్నారు. తమ గ్రామం పేరు వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాలలో ప్రతికూలం గుర్తింపు లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం పేరు సానిపాలెం ఉండడం వలన జీవనోపాధికి వలసలు వెళ్లిన కార్మికులకు, చదువుకున్న విద్యార్థులకు, ఉద్యోగం కోసం వెళ్లిన యువతకు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు.అధికారులు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి సాని పాలెం గ్రామాన్ని ,రామయపాలెం గ్రామం పేరు మార్చాలని, యువత, గ్రామస్తులు కోరారు.

# మీరంతా మానవ సేవకులు....

## శాసన సభ్యులు గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** గూడెం నారాయణ నర్సింగ్ అండ్ పారామెడికల్ కళాశాలలో లాంప్ లైయిటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు.శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజల్వవన అనంతరం మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులంతా మానవ సేవకులని, నిరంతరం సేవల్లో నిమగ్నమయ్యే అవకాశం మీ ఒక్కరికే ఉందన్నారు. నేను కూడా సామాజిక సేవల్లో ముందుంటానని, విద్యార్థులందరూ ఇష్టపడి చదువుతూ, ఉన్నత స్థానంలో నిలిచి, జీవితంలో సుస్థిర స్థానం సంపాదించాలన్నారు. నారాయణ నర్సింగ్ అండ్ పారామెడికల్ డైరెక్టర్ నారాయణ, విద్యార్థుల కోసం నిరంతరం ఆలోచిస్తారని, అందుకు తగ్గట్టుగానే ఎంతో మంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి ప్రభుత్వ కొలువులు సాధించారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు జ్ఞాపికలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగముగా గొండు.శంకర్ ను దుస్సాలువాలతో సత్కరించి, కళాశాలను సందర్శించినందుకు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం రక్తదాన శిబిరంలో, రక్త దానం చేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. గూడెం నారాయణ నర్సింగ్ అండ్ పారామెడికల్ కళాశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృంధంమ్, బోధనేతర సిబ్బంది, టీడీపీ నాయకులు, పిజె నాయుడు బ్లడ్ బ్యాంకు సిబ్బంది, రక్త దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన ఎంపీ భరత్



## విమాన్ నగర్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు

గోపాలపట్నం ఆగస్టు,29 (మేజర్ న్యూస్) 90 వార్డ్ విమాన్ నగర్,డబుల్ రోడ్,ఎన్ఏడి కొత్తరోడ్డు నందు విశాఖ పార్లమెంట్ సభ్యులు భారత్, ప్రభుత్వ విప్ గణబాబు చేతులు మీదిగా విమాన్ నగర్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా భరత్ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిన కూటమి పాలనలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారు అని అన్నారు.గణబాబు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విమాన్ నగర్ అసోసియేషన్ సభ్యులను పేరు పేరున అభినందించి ఆంధ్రప్రదేశ్ లో పేదవాడికి సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు అని తెలుగువారికి ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 90వవార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళానాయకులు అసోసియేషన్ సభ్యులు మొదలగున్నవారు పాల్గొన్నారు.

# భీమిలిలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆకస్మిక పర్యటన



భీమిలి, ఆగష్టు 29 మేజర్ న్యూస్ : భీమిలి మండలంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు.కృష్ణ తేజ అకస్మిత పర్యటన శుక్రవారం ఉదయం నిర్వహించారు.స్వర్ణ పంచాయితీ స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించడమే కాకుండా నూతనంగా నిర్మిస్తున్న డిఎల్డిఓ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే తాళ్లవలస పంచాయితీలో సచివాలయానికి వెళ్లి ఆస్తి పన్ను,డిజిటలైజేషన్ విధానంపై పంచాయతీ కార్యదర్శి వి.వి.రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా గ్రామ కంఠ సర్వే విధానంపై ఆరా తీశారు.కోర్టు కేసులో ఉన్న చెత్త సేకరణ కేంద్రం,డంపింగ్ యార్డ్ కావలసిన స్థలం తదితర విషయాలపై జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ తో మాట్లాడుతానని అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ పి. నారాయణమూర్తి,డీపీవో ఎం. శ్రీనివాసరావు,ఇంచార్జ్ ఎంపీడీఓ నగేష్,ఈవో పిఆర్డి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జె.కె హై స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం

## ప్రిన్సిపల్ ఆర్.వి జయకుమార్

ఆరిలోవ, ఆగస్టు 29, మేజర్ న్యూస్:జె.కె.హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జె. కె. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ మాట్లాడుతూ అమ్మ , నాన్న అనే పిలుపులో అనురాగం ఉంటుందని , మాతృ భాషను తల్లి భాషతో పోల్చుటలో గల తియ్యదనం మరి ఎందులో కానరాదని , మనదేశ చరిత్ర , సంస్కృతి , సాంప్రదాయ తెలుసు కోవడంలో మాతృభాష ద్వారానే సులభంగా అర్థమవుతుందని తెలిపారు . 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పద్యములు , సామెతలు , పొడుపు కథలు అలరించారు. 9వ తరగతి విద్యార్థులు తెలుగు భాష తియ్యదనం అనే పాటను దేవిశ్రీ , భార్గవి , వైష్ణవి , వర్షిణి , తనూజ , శృతి నృత్య రూపంలోఅలపించారు.చదువు విలువ అను లఘు నాటిక ను 7 , 9 వ తరగతి విద్యార్థులు మణికంఠ , నరసింహమూర్తి , రిత్విక్ , వంశీ



,జస్వంత్ ప్రదర్శించారు.6 , 9వ తరగతి విద్యార్థులు మహ విష్ణుస్తోత్రం ఆలపించారు. ఏక దంతాయ పాట కు వైష్ణవి , దేవిశ్రీ, ఉజ్వల్ వినాయకుని వేషధారణలో నృత్యం ప్రదర్శన పాటలు ,నృత్యరూపకం,అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కె. లక్ష్మణ్ , కె.అనిల్ కుమార్, ఏ. సత్యశ్రీ,ఎన్. కృష్ణకుమారి , ఎస్. పద్మ , టి. సాయికుమార్ , సెల్వ పాల్గొన్నారు .

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఆరిలోవ, ఆగస్టు 29, మేజర్ న్యూస్: ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్ద ఉన్న సరిగమ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్యా త్నానికి పాల్పడ్డాడు. ఈ విషయమైఆరిలోవ సీఐ మల్లేశ్వర రావు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. హత్యాయత్నానికి పాల్పడిన పుట్టా చిన్నారావు (40) తోటగరువు వద్ద ఉన్న వెంకటేశ్వర క్యాటరింగ్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. తనకువచ్చిన ఆదాయాన్ని కుటుంబపోషణకు తగినంత ఇవ్వక ఇబ్బంది పెట్టడం,ఈ విషయమై పలుమార్లు ఇంటిలో గొడవలు జరిగినపుడు చనిపోతానని బెదిరించేవాడని భార్య తెలిపింది.శుక్రవారం ఉదయం తాను చనిపోతానని కుటుంబ సభ్యులతో చెప్పి ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్దఒంటికి నిప్పంటించుకున్నాడు. పలుమార్లు ఇంటిలో గొడవలు జరిగినపుడు చనిపో తానని బెదిరించేవాడని భార్య తెలిపింది. సమీపంలో ఉన్నవారు అతనికి రక్షించడానికి ప్రయత్నించడంతో కొన ఊపిరితో బయటపడ్డాడు. కుటుంబ కలహాలు కారణంగా చిన్నారావు ఈ దుర్ఘటనకు పాల్పడినట్లుపోలీసులు తెలిపారు. చిన్నారావు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు.

# విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం



**విశాఖపట్నం, ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** విశాఖనగరంలోని అక్కయ్యపాలెం శాంతిపురం జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. మంటలు గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేశాడు. శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న 111 వి ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులంతా దిగిపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. మంటలు భారీగా చెలరేగడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. పెట్రోల్ బంక్ పక్కనే ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది స్థలికి చేరుకొని మంటలార్పారు. బస్సులో 130కు పైగా మందికి పైగా ప్రయాణించినట్టు కండక్టర్ తెలిపారు. ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు.ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు తెలిపారు. బస్సు సిబ్బంది వెంటనే గుర్తించి అప్రమత్తం చేశారన్నారు. ఈ ఘటన పై విచారణ చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఘటనా స్థలికి చేరుకున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**ఆనందపురం ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ లక్ష్మి మాట్లాడుతూ తెలుగు కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాకుండా, యుగయుగాలుగా కవుల ఊహలకు రెక్కలు కట్టి పండితుల జ్ఞానానికి వెలుగునిచ్చిన అమృత భాష. మన ప్రాచీన వారసత్వానికి ఊపిరి పోసే భాష తెలుగు అని అన్నారు. 1966లో ఆగస్టు 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గిడుగు వెంకటరామమూర్తి తెలుగు సాహిత్యాన్ని సులభతరం చేసి, సామాన్యునికి చేరువ చేశారు. అయినప్పటికీ ఈ భాష ఈనాటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమం, తెలుగు పోస్టులు తగ్గించడం బాధాకరం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని తెలుగు భాషా అభివృద్ధికి కృషి చేయాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ఆనందపురం ఆగస్టు 29 (మేజర్ న్యూస్) : నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం ఆనందపురం మండలం శొంఠ్యాం. నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్.ఎస్.ఆర్.ఐ.టి ) లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత దేశం గర్వించదగ్గ మేటి క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ (హాకీ) గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి గౌరవార్థం ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఈ సందర్భంగా ఆగస్టు 21 నుండి 28 వరకు 7 క్రీడలు (క్రికెట్ , వాలీబాల్ , కబడ్డీ, కోకో , త్రోబాల్ , బాస్కెట్ బాల్, టెన్నికోయట్) నిర్వహించడం జరిగింది. ఈ ఈవెంట్లలో 83 టీమ్స్ పాల్గొన్నాయి, సుమారుగా 996 పైగా విద్యార్థులు ఉత్సాహముగా క్రీడలలో పాల్గొన్నారు. చివరి రోజు జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డా.ఎన్. ప్రసాదరాజు, డా. ఎస్. శంభు ప్రసాద్ (ప్రిన్సిపాల్, డా.పి.ఎస్.ఎన్. రాజు, సి.ఎం.ఓ, వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీలు)ఇతర ఆధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో మొదలైన ఈ కార్యక్రమంలో ధ్యాన్ చంద్ గారు క్రీడలకు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కళాశాల కార్యదర్శి (సెక్రటరీ), ప్రిన్సిపాల్,సి.ఎం.ఓ మాట్లాడుతూ జాతీయ క్రీడా



దినోత్సవ ప్రాముఖ్యతను వ్యాయామ విశిష్టత వాటి వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ సంస్థ విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ వెనకాడబోదని, సిబ్బంది విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారి శ్రేయస్సుకి తద్వారా సమాజానికి మేలు చేసేనవారవతారని తెలియజేసారు ఆ తరువాత వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు.

# ఋషికొండ ప్యాలస్‌పై తొలగిన మబ్బులు



- ఇక ఆదాయ వనరుగా ప్యాలస్
- పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలి
- అక్టోబర్ నాటికి ప్యాలెస్ పర్యాటకంగా సిద్ధం కావాలి
- ప్రభుత్వ ఆధీనంలోనే ప్యాలెస్ ఉండాలి
- తనకాలు పెట్టడానికి తెగబడొద్దు
- ప్యాలెస్ పర్యటనలో పర్యాటకశాఖ అధికారులకు పవన్ ఆదేశాలు

**విశాఖపట్నం, ఆగస్టు 29, రీజనల్ బ్యూరో:** వందల కోట్ల రూపాయలతో నిర్మించిన ఋషికొండ ప్యాలస్ సుమారు రెండు సంవత్సరాలుగా ఎందుకూ కొరగాకుండా పడి ఉంది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక అంగులతో అందరిని ఆశ్చర్యపరిచే ప్యాలస్ ను నిర్మించారు. ఏపీలో మూడు రాజధాని ఏర్పాటు చేస్తామని అందులో విశాఖను పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దుతామని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతూ ఋషికొండను దొలిచి ఈ ప్యాలస్ నిర్మించారు. ఈ అద్భుత భవన నిర్మాణం చివరి దశకు వచ్చే సమయానికి జగన్మోహన్ రెడ్డి అధికారం . కోల్పోయారు. అప్పటి నుంచి ఈ ప్యాలెస్ ను ఏ విధంగా ఉపయోగించాలో తెలియక పర్యాటక శాఖ మౌనంగా ఉండిపోయింది. అంతేకాకుండా ప్యాలెస్ నిర్వహణకు డబ్బులు లేకపోవడంతో పర్యాటకశాఖ అధికారులకు ప్యాలెస్ నిర్వహణ భారంగా మారింది. దీంతో ప్యాలెస్ లోని ఫర్నిచర్ దెబ్బతింటూ వస్తోంది. అలాగే ప్యాలెస్ లోని విద్యుత్ వినియోగం కోసం నెలకు కోటి రూపాయలు ఖర్చవుతోందని పర్యాటకశాఖ అధికారులు పవన్ కళ్యాణ్ కి చెప్పడంతో ఆయన ఆశ్చర్యపోయారు. కరెంట్ బిల్లు కూడా చెల్లించలేక విద్యుత్ శాఖకు కోటి రూపాయలు బకాయి పడ్డామని వారు వాపోయారు. గత కొద్ది నెలల కిందట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గ సహచరు సహచరులతో కలిసి ఈ ప్యాలెస్ ను సందర్శించారు. అయితే దీనిని ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియక వారంతా వెనుదిరిగారు. మళ్లీ ఇంతకాలం తర్వాత ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్, తన పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి శుక్రవారం ఋషికొండ ప్యాలెస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా సహాయ పడాల్సిన బాధ్యత జనసేనపై ఉందని అన్నారు. ఇందులో భాగంగా ఋషికొండ ప్యాలెస్ ను ఆదాయ వనరుగా మార్చాలన్న ఆలోచనతో ఉన్నామని చెప్పుకొచ్చారు. మీటింగ్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్ ( ఎం. ఐ.సి.ఈ) విధానంతో ఈ ప్యాలెస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ ప్యాలస్ ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని, తన కాలు పెట్టుకోవడానికి ఉపయోగించకూడదని పవన్ కళ్యాణ్ సూచించారు. అనంతరం పర్యాటక శాఖ అధికారులతో ఆయన సమావేశమై ప్యాలెస్ నిర్మాణతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ప్యాలెస్ ను 9. 8 ఎకరాలలో నిర్మించామని, ఇందులో ప్రభుత్వ కార్యదర్శుల కోసం ఏడు గదులు, సమావేశాల కోసం నాలుగు సమావేశ మందిరాలు నిర్మించామని చెప్పారు. ఈ ప్యాలెస్ నిర్మాణానికి రెండు దశల్లో 164 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని అధికారులు పవన్ కి వివరించారు. ఈ ప్యాలెస్ నిర్మాణానికి ఇచ్చిన ఆర్డర్లో గతంలో ఉన్న రిసార్ట్స్ అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారని దానికి మాత్రమే ఈ నిధులు వినియోగించాలని ఆదేశించినట్లు అధికారులు తెలియజేశారు. కానీ గత ప్రభుత్వం సుమారు 453 కోట్ల రూపాయలు ఈ నిర్మాణాల కోసం ఖర్చు చేసిందని అధికారులు వివరించారు. కేవలం ఇంటీరియర్ డెకరేషన్ కోసం 39 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, లేపాక్షి నుంచి విలువైన వస్తువులను తీసుకువచ్చి ఇందులో అమర్చామని చెప్పారు. ఇది విన్న పవన్ కళ్యాణ్ ఆశ్చర్యపోయారు. హరిత రిసార్ట్ ఉన్నప్పుడు సంవత్సరానికి 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని, ఇప్పుడు అప్పులు తప్ప ఆదాయం లేదంటూ పర్యాటకశాఖ అధికారులు పవన్ ఎదుట వాపోయారు.

దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు విలాసాల కోసం ఈ భవనాన్ని నిర్మించినట్లు అర్థమవుతోంది అని అన్నారు. దీనికోసం 650 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోందన్నారు. జనసేన పార్టీగా తాను తన ఎమ్మెల్యేలు కలిసి ప్యాలెస్ వినియోగంపై ఒక నిర్ణయం తీసుకుంటామని, అసెంబ్లీలో, క్యాబినెట్లో దీనిపై చర్చిస్తామని తెలియజేశారు. ఈ ప్యాలెస్ ను వెడ్డింగ్ డెస్టినీగా కూడా వినియోగించుకోవచ్చని పవన్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా అక్టోబర్ నుంచి పర్యాటక సీజన్ ఆరంభమవుతుందని, అప్పటికి ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో సుందరీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను తాము ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తామని చెప్పారు.

# కార్యకర్తల్లో జోష్ తగ్గింది

- పదవుల కేటాయింపుపై దృష్టిసారిస్తా
- ప్రజా సమస్యలను తెలుసుకునే బాధ్యత తీసుకోవాలి
- జనసేన క్రియాశీలక కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం

విశాఖపట్నం, ఆగస్టు 29, రీజనల్ బ్యూరో: పార్టీ ఆవిర్భావం నుంచి 2024 ఎన్నికల ముందు వరకు పార్టీ కార్యకర్తల్లో ఉన్న జోష్, అధికారంలోకి వచ్చిన తర్వాత తగ్గిందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీకి సంబంధించిన క్రియాశీలక కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ శుక్రవారం భేటీ అయ్యారు. సుమారు 5 గంటల పాటు కార్యకర్తలతో పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ భేటీ అయ్యారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిని ప్రభుత్వం వద్దకు తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే కార్యకర్తల కృషి పట్టుదల ఎంతైనా అవసరం అని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి జనసేన కార్యకర్తలు వారధిగా నిలిచినప్పుడే ప్రభుత్వానికి బలం చేకూరుతుందని పవన్ కళ్యాణ్ పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న తమకు ఎటువంటి పదవులు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు కార్యకర్తలను పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారని పవన్ కళ్యాణ్ కు తెలియజేశారు. పార్టీ ఆవిర్భావ సమయం నుంచి పనిచేస్తున్న వారిని పార్టీ పక్కన పెట్టిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో తాము పనిచేయాలనుకుంటున్న క్షేత్రస్థాయిలో పార్టీ నుంచి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ క్రియాశీలక కార్యకర్తలకు పదవులు ఇవ్వడంలో జాప్యం జరిగొచ్చు.. కానీ పదవులకు అర్హత కలిగిన వారిని గుర్తించే కార్యక్రమం ఖుణ్ణంగా చేస్తామని ఆయన చెప్పారు. పదవులు రాలేదని కార్యకర్తలు కలత చెందాల్సిన అవసరం లేదని అర్హులైన వారందరికీ పదవులు లభించేలా చూస్తామని పవన్ హామీ ఇచ్చారు.

అలాగే తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు మాట్లాడుతూ తమకు పదవులు అవసరం లేదని పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ను కోరినట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇటువంటి సమావేశాలు ఇప్పటివరకు నిర్వహించలేదని, ఇప్పుడు ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ చేసిన దిశా నిర్దేశంతో తామంతా మరింత జోష్తో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

**నేడు విశాఖలో భారీ సభకు సన్నాహాలు**

ఇదిలా ఉండగా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు నాయకులతో విశాఖలో భారీ బహిరంగ సభ నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. స్థానిక వన్ టౌన్ లోని మున్సిపల్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సభ ప్రారంభం కానున్నదని పార్టీ నాయకులు తెలియజేశారు. గురు, శుక్రవారాల్లో విశాఖలో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. శనివారం జరిగే బహిరంగ సభకు సుమారు 15 లక్షల మందికి పైగా జనం హాజరవుతారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనికి తగిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్టీ నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సభా ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. మహిళా కార్యకర్తలకు ప్రత్యేక స్థానాలను కేటాయించారు. కాగా పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన ఈ బహిరంగ సభ నుంచి ఎటువంటి సందేశాన్ని ఇస్తారన్న ఆసక్తితో కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం ఆగస్టు 29, మేజర్ న్యూస్ : విశాఖలో ఒకరోజు పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక నేతలు అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉదయం 11-45 గంటలకు హెలికాప్టర్ ద్వారా బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ వద్ద హెలిపాడ్ చేరుకున్న చంద్రబాబుకి విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనిత, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి హోటల్ నోవాటెల్ కు బయలుదేరి వెళ్లారు.

# చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక!

- శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం
- ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే
- ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం, ఆగస్టు 29,రీజనల్ బ్యూరో:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారత దేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ శుక్రవారం జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ , ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణ రంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగాణ రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ -2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబు విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుందని లోకేష్ చెప్పారు. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును రెన్యూ సంస్థ రాయలసీమలో పనులు ప్రారంభించిందని అన్నారు.మీరు ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఎపిలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెచ్చాం.

## " ప్రజా దర్బార్ "నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీ పురంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.




# స్వయం సాధికారత దిశగా ముందుకు సాగాలి

## – పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాలుగా పరిగణించబడే దళిత, గిరిజనులు స్వయం సాధికారత దిశగా అడుగులు వేసినప్పుడే దేశ అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల శాసనసభ, లోక్ సభ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీల ప్రతినిధులతో భువనేశ్వర్ లో ఈరోజు ప్రారంభమైన 2 రోజుల జాతీయ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ తరపున హాజరయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా గారి అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, విధానసభ స్పీకర్ సురామా పధే, కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జుయెల్ ఓరం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. 2 రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై జరగనున్న చర్చలో.. దళిత, గిరిజనుల అభివృద్ధిపై ఆయన ఆలోచనలను పంచుకున్నారు.



## తెలుగు భాష అమ్మ వంటి కమ్మనైనది

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** తెలుగు భాష అమ్మ వంటి కమ్మనైనదని ఇలాంటి గొప్ప భాషను కలకాలం కాపాడుకోవాలని తెలుగు భాషా ఐచికముగా ఐఏఎస్ ఉద్యోగాన్ని పొందిన వారున్నారని, తెలుగు భాష గొప్పదనాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీ వరం అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భముగా తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ డి.రామయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామమూర్తిని కొనియాడారు. తెలుగు ఉపన్యాసకులు రామయ్య మాట్లాడుతూ... గ్రాంధిక భాష నుంచి విముక్తి కలిగించి శిష్ట వ్యవహారిక భాష వాచకాలలో కన్పడదానికి ఉద్యమించి తాను బ్రతికుండగానే ఫలితాన్ని చూసిన ఉద్యమకారులు గిడుగు వారన్ని, గురజాడ, కందుకూరి ఆధునిక సాహిత్యం సృష్టించారని చెప్పారు. అధ్యాపకులు కల్పన, శ్రీవాణి, తులసి, సత్యారావు, చిన్నారావు, కృష్ణారావు, జమ్మయ్య, రాజు లు కథలు అవధానములోని సమస్యాపూరణం దత్తపదులకు సంబంధించిన పద్యాలు చదివారు.

## ద్విచక్ర వాహన చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడపాలి

### ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలి : వాహన చోదకులకు అవగాహన కల్పించిన ఎస్సై రమేష్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలపై ప్రయా ణించేవారు తమ వాహనాలను జాగ్రత్తగా నడపాలని.....అదే విధంగా విధిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు జరిగే సమయంలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు. పార్వతీపురం వీరఘట్టం ప్రధాన రహదారి పరిధి లోని తోటపల్లి ప్రాజెక్టు బోటు షికార్ సమీపంలో శుక్రవారం హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహన చోదకు లకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకున్న అనంతరం హెల్మెట్ కు ఉన్న క్లిప్పును కచ్చితంగా ఉపయోగించాలని అటు వంటప్పుడే రోడ్డు ప్రమాదాల నుండి సురక్షితంగా బయట పడవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదా లకు ప్రధానంగా నిర్లక్ష్యం,అతి వేగం, అజాగ్రత్తగా, వాహనాలు నడపడం వల్లే జరుగు తున్నాయని చెప్పారు. ద్విచక్ర వాహా న చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడిపి వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని కోరారు. అదే విధంగా మోటార్ వెహికల్ చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈకార్యక్ర మంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలగడ వలసలో ఉచిత వైద్య శిబిరం

### ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 160 మంది రోగులకు తనిఖీలు, మందులు సరఫరా

### గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలి : డాక్టర్ దోమాన శ్రీనివాసరావు



**మక్కువ, ఆగస్టు 29,(మేజర్ న్యూస్) :** వినాయక చవితి నవరాత్రుల పురస్కరించు కొని మక్కువ మండలం, మార్కొండ పుట్టి గ్రామ పంచాయతీ పరిధిలో గల తెలగడవలస గ్రామంలో శుక్రవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గణేష్ నవరాత్రుల పురస్కరించుకొని ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం (గిరిజన స్వచ్ఛంద సేవ సంవస్థ ) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ దోమాన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అన్ని రకముల సాధారణ వ్యాధులకు స్థానికగానే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లివ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద పెద్ద వ్యాధులతో పాటు ఆపరేషన్లు కేసులు విశాఖ పట్నం తీసుకెళ్లి ఉచితంగా వైద్యం చేయిస్తామని చెప్పారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించా లన్న దృక్పథంతో గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 160 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు.

**గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలి :** గిరిజనులంతా తమ యొక్క సనాతనా సంప్రదాయాలు, సంస్కృతీ, కాపాడుకోని, గిరిజన భాష మన తమ పిల్లలకు నేర్పించాలని డాక్టర్ దోమాన శ్రీనివాసరావు కోరారు. అన్ని రకాల గిరిజన పండుగులు జరుపుకోవాలని గిరిజనులకు సూచించారు.

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**పార్వతీపురం,ఆగస్టు29, మేజర్ న్యూస్ :** జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లా స్థాయిలో రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్ మోహనరావు, డా రఘు కుమార్‌లు పర్యవేక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ. రాజు పర్యవేక్షణలో కొనసాగిన క్విజ్ పోటీలకు జిల్లాలో వివిధ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన, పరిజ్ఞానానికి చెందిన ప్రశ్నలతో కూడిన క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించేందుకు క్విజ్ పోటీలు,మారథాన్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయ న్నారు. గతంలో ఆయన ఎయిడ్స్ సంస్థలో వైద్యాధికారిగా పని చేసిన అనుభవంతో పలు సూచనలు చేసి,అవగాహన కల్పించారు.క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కెవిఆర్ శైలజ కార్యక్రమంలో మాట్లాడుతూ క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు తదుపరి జరగనున్న మారథాన్ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.అనంతరం క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బృందం అమ్మినాయుడు, సంతోష్, కోటేశ్వరరావు, మణికాంత్, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, శారద, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన కృష్ణా రావు



**పాలకొండ, ఆగస్టు 28,మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను పార్వతీపురం మన్యం జిల్లా మెప్మా పీడీ డి.కృష్ణా రావు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు.మెప్మా పిడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఇంత వరకు పాలకొండ నగర పంచాయతీలో టిఐ గా పనిచేసి పార్వతీపురం జిల్లా పిడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన కు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ఈవిఎం గోదాములను తనిఖీ




**నెల్లిమర్ల ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ఈవిఎం గోదాములను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. గోదాములకు, గదులకు వేసిన సీళ్లను పరిశీలించారు. సిసి కెమేరాలను పర్యవేక్షిం చారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కర్రావు, నెల్లిమర్ల తాశిల్దార్ శ్రీకాంత్, డీటీ జగన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ-వార్డు సచివాలయాల్లో సంస్కరణలు పట్ల హర్షం



**బాడంగి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల్లో మూడంచల విధానంలో సంస్కరణలు చేపట్టింది. గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రివర్యుల సూచనలతో, జీఎస్ డబ్ల్యూఎస్ విభాగ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయాలు అమలులోకి వచ్చాయి. ఈ క్రమంలో జిల్లా స్థాయిలో జేడీ లేదా డిడిఓ స్థాయి మానిటరింగ్ అధికారిని నియమించగా, మునిసిపల్ స్థాయిలో మానిటరింగ్ అధికారి, సిబ్బందిని కేటాయించారు. అదేవిధంగా మండల స్థాయిలో ఒక గెజిటెడ్ అధికారి, ఇద్దరు ఫంక్షనరీస్‌తో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నం.10 జారీ చేసింది. ఈ సంస్కరణలపై డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సంఘం, అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం సంతోషం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపాయి. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంపిడిఓ సంఘం అధ్యక్షులు ఎస్.రామకృష్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ "గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మా శాఖాధిపతులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ సంస్కరణలతో పనితీరు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

### కూటమి ప్రభుత్వం పరిపాలనపై

# ప్రజలు నవ్వుకుంటున్నారు

### - మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఆరు గ్యారంటీల అమలు చేయక పోవడంతో ప్రజలు నవ్వుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 28వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు కౌన్సిలర్ పాలవలస ఉమశంకర్, మాజీ బుడ చైర్మన్ ఇంటి గోపాలరావు,బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకర్రావు,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా,వివిధ వార్డు ఇంచార్జ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం : కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు

**బొబ్బిలి ఆగష్టు 29: మేజర్ న్యూస్ :** మన భాష, అమ్మభాష తెలుగుభాషను ఆపాడుకుందాం అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని వ్యావహారిక భాషా దినోత్సవంగా గిడుగు రామమూర్తికి నివాళులు అర్పిస్తూ స్థానిక కళాభారతి వద్దనున్న తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ భాష ,ఆభాష మాట్లాడే వారికి, ఆ జాతిప్రజలకు ఆత్మ వంటిదన్నారు. భాష మనుగడ కోల్పోతే ఆ జాతి మనుగడ కోల్పోతుంద న్నారు. తెలుగు భాషను పరిరక్షించుకుంటూ బ్రతికించుకోవలసిన అవసరం ఉందన్నారు. త్రిబుల్ ఎస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బొంతు శ్రీరాములు



మాట్లాడుతూ మాతృభాష ద్వారా మాత్రమే మానవుడు వికాసం చెందుతారన్నారు. నేటి విద్యాబోధనలో తెలుగు భాషకు స్వల్ప ప్రాధాన్యత ఉందన్నారు. భాషాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మాతృభాషలో విద్యాన భ్యసించిన వారికి ఉద్యో గాల్లో ప్రాధాన్యత నివ్వాలన్నారు. విద్యార్థులకు భాషను అంది వ్వటంలో స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు భాషాభిమానులు,రచయితలు నిరంతరం కృషి చేయాల న్నారు. ఈ సందర్భంగా వ్యావహారిక భాషా పితమహులుగా ఖ్యాతి గడించిన గిడుగు రామ్మూర్తి చిత్ర పటాలను ప్రదర్శిం చారు. కార్యక్రమంలో కారుణ్య కార్యదర్శి, తెనుగు బోధనా ఉపాధ్యాయులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ ,చిన్నారావు, సామాజిక కార్యకర్తలు అప్పల నాయుడు, సోమేశ్వర రావు ,ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకులపాకలు గ్రామంలో వైభవంగా వినాయక చవితి అన్నసంతర్పణ

**బాడంగి, ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చతుర్థి సందర్భంగా శుక్రవారం ఎరుకులపాకలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వినాయక మండపం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయుని వలస ఎంపిటిసిపాలవలస గౌరు, లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు చిన్న గ్రామమైనప్పటికీ పాలవలస గౌరు స్వంత నిధులతో పాటు గ్రామస్తుల సహకారంతో అనేక దేవాలయాలను నిర్మించి, హిందూ మతంపై భక్తి భావన పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి ఏడాది ఎల్లమ్మ తల్లి, దేశమ్మ తల్లి వారాలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, వినాయక చవితి వంటి పండుగలను ఘనంగా నిర్వహించడం వారి ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా గౌరు మాట్లాడుతూ "వినాయక చవితి పర్వదినాన్ని ఎరుకులపాకలు గ్రామంతో పాటు లక్ష్మీపురం, గజరాయిని వలస, బొత్సావాని వలస పంచాయతీ మధుర గ్రామం గదబ వలస లో కూడా వైభవంగా నిర్వహించడం కోసం ఆయా గ్రామాల వినాయక కమిటీ సభ్యులు కు పాలవలస గౌరు కు తోచిన చిరు విరాళాలను అందించినట్లు ప్రజలతో కలిసి అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నాట్లు తెలిపారు దేవునిపై భక్తిని



పెంపొందించి, ప్రజలలో ఐకమత్యాన్ని బలపరచడమే ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. గ్రామస్థులు ప్రతి సంవత్సరం ఎంతో ఐకమత్యంతో శ్రీ బొజ్జ వినాయకుని ప్రతిష్టించి, ఘనంగా పూజలు నిర్వహించి, నిమజ్జనోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలందరూ వినాయకుని ఆశీస్సులు పొంది ఆనందంగా జీవిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# బాడంగిలో ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవం



**బాడంగి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇంచార్జ్ హెచ్.ఎం. తెంటు వెంకటలక్ష్మి గారు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, ఆయన తెలుగు భాషా సేవలను విద్యార్థులకు వివరించారు. తెలుగు విభాగాధ్యక్షులు ఉత్తరావల్లి రామారావు ఆధ్వర్యంలో వ్యాసరచన, పద్యపఠనం, వాదోపవాదం, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు కోలాటం, నృత్యం, నాటికలతో తెలుగు సాహిత్య గొప్పతనాన్ని ప్రతిబింబించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు రాము వివిధ క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయమ్మ, శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ గ్రామానికి ఆదర్శప్రాయుడు అయ్యవారి ఉద్యోగి

### మట్టిలో మాణిక్యం ఆ యువకుడు : కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు

**తెర్లాం ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు ఆ యువకుడు. ఇక వివరాల్లోకి వెళితే సుందరాడ గ్రామానికి చెందిన పెల్లూరి సాయి భార్గవ్ .ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో మూడు జిల్లాలు జోన్ 1 లో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరి మొదటి ర్యాంకు సాధించి అందర్నీ అబ్బురు పరిచాడు. చిన్నతనంలో తండ్రి మరణంతో తల్లి అంగనవాడి లో సహాయకురాలిగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకు వచ్చిన పరిస్థితి. ఇటువంటి దయనీయ స్థితిలో ఉన్నప్పటికీ తన భవిష్యత్తు గూర్చి ఆలోచన సాగించాడు. పగలు రేయి అనకుండా చదువునే నమ్ముకున్నాడు. తిండి నిద్ర గురించి ఆలోచన మానేశాడు. తన లక్ష్యం మీద దృష్టి పెట్టి సాధించాలనే కసితీరా కష్టపడ్డాడు. అతను పట్టుదలకు దైవం తోడుగా నిలిచి ఆ యువకునికి ప్రభుత్వ కొలువు సాధించి తన ప్రతిభను సత్తా చాటాడు.. సాయి భార్గవ్ సుందరాడ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రాథమిక



తరగతులు నేమలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 10 తరగతిలో పూర్తి చేశాడు రాజా జిఎంఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేశాడు. ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎస్సీ బీఈడీ చేసిన సాయి భార్గవ్ అంబేద్కర్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పట్టా కూడా పొందాడు.

ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్లో అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వ హైస్కూల్ లెక్కల టీచర్ గా అర్హత సాధించి అయ్యవారు ఉద్యోగానికి కొలువు తీరాడు. దీంతో తన తల్లి అతను కృషిని పట్టుదలను గుర్తించి తనకు తోడుగా అండగా ఉంటాడన్న ఆశ నెరవేరింది అన్న ఆలోచన ఆనందం అలవ కానిది. అతని విజయం పట్ల గ్రామ పెద్దలు గ్రామస్తులు సాయి భార్గవకు శుభాకాంక్షలు తెలియజేసి అతను కృషి పట్టుదలను అభినందించారు. మరి.. ఆ యువకుడు ఎందరెందరికో మార్గదర్శకుడు కావాలని ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షిద్దాం.

# బాడంగి మండలంకు టీడీపీ కొత్త కమిటీ?

**బాడంగి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బాడంగి మండల ప్రధాన కమిటీని తాజాగా ప్రకటించింది మండల స్థాయిలో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు, కేడర్‌ను చైతన్యపరచేందుకు కొత్త నాయకత్వాన్ని నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కమిటీ పదవులు సభ్యులు మండల అధ్యక్షులుగా మరలా తిరిగి ముగడ గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు తెంటు రవిబాబును మండల జనరల్ సెక్రటరీగా బొత్సా వాని వలస గ్రామానికి చెందినబొత్స ఆది నారాయణ మండల ఉపాధ్యక్షులుగా గొల్లాది గ్రామానికి చెందిన బంటు అర్జున్ రావును మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా బాడంగి గ్రామానికి చెందిన



అంబటి తవిటినాయుడు, పిన పింకీ గ్రామానికి చెందిన గులిపల్లి సత్యనారాయణ, గజరాయునవలస గ్రామానికి చెందిన నగుడు సత్యనారాయణ,మండల కార్యదర్శిలుగా పూడి వలస గ్రామానికి చెందిన పూడి రామకృష్ణ, కోదూరు గ్రామానికి చెందిన అలజంగి పుష్పనాథం పాల్తేరు గ్రామానికి చెందిన బోను శ్రీనివాసరావు మండల కోశాధికారిగా డొంకినవలస గ్రామానికి చెందిన పెంట రామకృష్ణలును ఎంపిక చేసినట్లు సమాచారం. దీనిపై కేడర్ నుంచిఅభిప్రాయాలు సేకరించడానికి టిడిపి పార్టీ ప్రత్యేకంగా టిడిపి క్యాడర్ యొక్క అభిప్రాయాలను సమీక్షించడానికి తెలుసుకోవడం కోసం క్యాడర్ కమిటీ ఫీడ్ బ్యాక్ సౌకర్యాన్ని కూడా కల్పించిందని సమాచారం ఏది ఏమైనప్పటికీ రవిబాబు టిడిపి ఆవిర్భావము నుండి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని ఆయనకు టిడిపి అధిష్టానం రాష్ట్రస్థాయిలో ఏదైనా కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి ఇచ్చి గౌరవిస్తే ఎంతో బాగుండునని మండలంలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు అంటున్నారు.

# సముద్రాల గురు ప్రసాద్‌కు తెలుగు కీర్తి పురస్కారం



**విజయనగరం టౌన్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం సందర్భంగా హైదరాబాద్ లో తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ తెలుగు సాంస్కృతిక వైభవ ఉత్సవంలో విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత సాహితీవేత్త సముద్రాల గురు ప్రసాద్ కు తెలుగు కీర్తి పురస్కారాన్ని హర్యానా పూర్వ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రదానం చేశారు. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్, పుడమి సాహితీ వేదిక నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గిడుగు కాంతి కృష్ణ జ్యోతి ప్రజ్వలం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, గిడుగు రామమూర్తి మనుమడు గిడుగు వెంకట రామకృష్ణారావు, భక్త రామదాసు పదవతరం వారసులు కంచెర్ల శ్రీనివాసరావు, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా మూడవ తరం వారసులు డాక్టర్ బి.ఆర్ సుశీల్ కుమార్, ప్రముఖ కవయిత్రి మొల్ల ఎనిమిదవతరం వారసులు డాక్టర్ శివ శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీనివాస్ వాసుదేవ్, డాక్టర్ అద్దంకి రాజా, డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక పరిశోధనల అనుసంధానంతో**

# గిరిజన జ్ఞానం మరింత విలువైనదిగా మారుతుంది

**– ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా**



**విజయనగరం టౌన్, ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో, భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధన మండలి, న్యూ ఢిల్లీ , సహకారంతో నిర్వహించబడుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి జనజాతీయ గౌరవ సదస్సు యూనివర్సిటీ ప్రాంగణంలో ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ధర్తి ఆబా గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకొని జరుగుతున్న ఈ సదస్సు "గిరిజన జ్ఞాన వ్యవస్థ: సర్దుబాటు మరియు సమగ్రత" అనే ప్రధాన అంశంపై కొనసాగుతుంది. ఈ సంధ ర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా తన అధ్యక్ష ప్రసంగంలో మాట్లాడుతూ "సమగ్ర సమాజ నిర్మాణంలో గిరిజనుల పాత్ర అపూర్వమైనదని, గిరిజన జ్ఞాన సంపదను ఆధునిక విద్యా, పరిశోధనలలో అనుసంధానం చేయడం అత్యంత అవసరమని, ఈ తరహా సదస్సులు విద్యార్థులు, పరిశోధకులు, సమాజపౌరులకు ఒక వేదికగా నిలుస్తాయ అని పేర్కొన్నారు. ప్రధాన అతిథి పద్మశ్రీ చెరువాయల్ రామన్ మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ వ్యవసాయ విధానాలు, ప్రకృతితో సఖ్యత, భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలి. గిరిజనులు ఉపయోగించే మూలికా వైద్యం, ప్రకృతి వైద్యం, ఆహార వైద్యం తదితరమైనవి ప్రభావ వంతమైనవి అని, దీనికి మరింత శాస్త్రీయట జోడిస్తే ప్రజలకి మరింత చేరువ అవుతుందని తెలుపుతూ, గిరిజన సమాజాల సామాజిక బలాలు, సమగ్రత, శాస్త్రీయ అవగాహన కలిస్తే మన సమాజం మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం సోషల్ సైన్సెస్ అండ్ హుమనిటీస్ డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయ జ్ఞానం అనేది ప్రకృతితో సమన్వయం, సామాజిక సమగ్రత, ఆచార సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక. ఈ జ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానం చేయడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా సోషల్ వర్క్ విభాగ సహాయ ఆచార్యుడు డా.నాగేశ్.ఎం, వ్యవహరించగా, డా.దివ్య, కె.డా.బాలుమూరి వెంకటేశ్వర్లు, డా.ప్రామా చటర్జీ, డా. దేబాంజనా నాగ్, డా.లత సిటియు డీన్‌లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'కార్యకర్తే అధినేతకు విశేష స్పందన' : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**భోగాపురం, ఆగస్టు 29: మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం భోగాపురం మండలం పోలిపల్లి లో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పలువురు విచ్చేసి ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజును నేరుగా కలిసి వారి సమస్యలను వివరించారు. కష్టం వాటిల్లే ప్రతి కార్యకర్త సమస్య వింటానని, వీటిలో కొన్నిటిని తక్షణ పరిష్కార మార్గం చూపించడం జరుగుతుందన్నారు. స్వయంగా ప్రతి ఒక్కరి సమస్యలను స్వీకరించడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల కోసం భవనాలను పరిశీలించిన కలెక్టర్



**నెల్లిమర్ల, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం స్థానిక ఈవిఎం గోదాముల వద్దనున్న పలు ప్రభుత్వ భవనాలను శుక్ర వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పరిశీలించారు. డిగ్రీ కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఇక్కడి పాత డ్వామా కార్యాలయ భవనాన్ని, ప్రక్కనే ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు భవనాన్ని, పరిసర ప్రాంతాన్ని సందర్శిం చారు. అక్కడి వసతులు, గదులు, రవాణా ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, నెల్లిమర్ల తాశిల్దార్ శ్రీకాంత్, ఇతర అధికారులు, కళాశాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ తీసుకోవాలి

**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో సెప్టెంబర్ మొదట వారంలో ప్రాథమిక చికిత్సలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ కోఆర్డినేటర్ బీవి గోవిందరాజులు తెలిపారు. అత్యంత అనుభవం, నైపుణ్యం గల వైద్యులు, శిక్షణ పొందిన అభ్యర్థుల తో ఒకరోజు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణ పొందిన వ్యక్తి గోల్డెన్ పీరియడ్లో ఒక మనిషి ప్రాణాన్ని కాపాడే వ్యక్తి అవుతారు. ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమంటే ప్రతి ఒక్క ఇంట్లో ఒక వ్యక్తికి ఖచ్చితంగా ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన విధిగా ఉండవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ శిక్షణ పొందిన వ్యక్తులకు రెడ్ క్రాస్ తరపున సర్టిఫికెట్ ఇస్తామని, అతి తక్కువ రుసుము తో గొప్ప అనుభవం గల వ్యక్తితో శిక్షణ ఒకరోజు మాత్రమే ఇవ్వబడుతుందని వివరించారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం ఈ 8919264993, 9247818604 సెల్ నెంబర్ లను సంప్రదించాలని కోరారు.

## సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాన్ని వినియోగించాలి




**నెల్లిమర్ల, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** సెప్టిక్ ట్యాంకర్ క్లీనింగ్ వాహనాన్ని వినియోగించాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. రూ.30 లక్షలు ఖరీదైన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాన్ని నిరుపయోగంగా కార్యాలయం ఆవరణలో ఉంచారని దీన్ని వినియోగించా లని కౌన్సిలర్ లెంక హైమావతి కోరారు. ఈ వాహనం టైర్లు కూడా మార్చేసి పాతటైర్లు అమర్చారని, ఇంత జరుగుతున్నా నగరపంచాయతీ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ వాహనాన్ని వినియోగించండి లేకుంటే ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. కౌన్సిల్ ఆమోదం తరువాత పరికరాలు ఏమి కొంటున్నారు సభ్యులకు తెలియడం లేదని కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ చెప్పారు. పరికరాలు కొనేటప్పుడు వాటి ఖర్చులు చూడడానికి ఇద్దరు కౌన్సిలర్లు అవకాశం ఇవ్వాలని సూచించారు. నగరపంచాయతీకి సంబంధించి ఏ పరికరాలు కొన్నా వాటి ధర తదితర వివరాలు ఎజెండాలో పొందుపరుస్తామని కమిషనర్ జయరాం వివరణ ఇచ్చారు. లైట్లు సరఫరా చేస్తున్నారు కాని వాటికి క్లాంప్ లు ఇవ్వడం లేదని కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఎలక్ట్రీషన్ కి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ కోరారు. రూ.2 కోట్లు విఎంఆర్ డిఎ గ్రాంట్ పనులు నిలుపదల చేయాలని ముందు చెప్పి ఇప్పుడు ఆ పనులు చేయాలని మౌఖికంగా చెబుతున్నారని రాతపూర్వకంగా ఆదేశాలు వస్తేనే కాంట్రాక్టర్లు పనులు చేస్తామని చెబుతున్నారని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు వెల్లడించారు. ఏడో వార్డులో స్వయాన శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి శంకుస్థాపన చేసిన సీసీ రహదారి పనులు ప్రారంభించి రెండు రోజులకే నిలుపుదల చేశాలని ఆదేశాలు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం విఎంఆర్ డిఎ నిధులు పనులు చేపట్టడానికి సరైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చినబంటుపల్లి యూపీలో తెలుగు భాషా దినోత్సవం!





**మెరకముడిదాం, ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** ఆ పాఠశాల కళలకు పుట్టినిల్లు, ఏ పాఠశాలలో జరగని విధంగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి . రాంబాబు ఆధ్వర్యంలో నిత్యం ఏదో ఒక కార్యక్రమం విద్యార్థులతో నిర్వహిస్తూనే ఉంటారు. కవులు, మేధావులు, దేశభక్తులు, సంఘ సంస్కర్తలును స్మరించుకునే కార్యక్రమాలను ఈ పాఠశాలలో నిర్వహించి వారి ఔనిత్యాన్ని, గొప్పతనాన్ని వేషధారణ రూపంలోనూ, ఆటల రూపంలోనూ, పాటల రూపంలోనూ విద్యార్థులకు తెలియజేస్తూ, విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు వారిలో మానసిక ఉల్లాసం పెంపొందించే విధంగా వారికి బహుమతులను కూడా అందజేస్తూ ఉంటారు. ఇలా ప్రతి కార్యక్రమంను పాఠశాలలో నిర్వహించి విద్యార్థులలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తూ ఉంటారు. ఇలాంటి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మెరకముడిదాం మండలం చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు, తెలుగు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని , వ్యవహారిక భాషలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ భాషా దినోత్సవం ను జరుపుకుంటున్నామని, తెలుగు భాషా ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగుని పామరులకు సహితం స్పష్టంగా అర్థమయ్యే రీతిలో వాడుక భాషలోనికి తీసుకొచ్చిన ఘనత గిడుగు రామ్మూర్తి పంతులు గారికి దక్కు తుందని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని పెంపొందించిన ఘనత గిడుగుకి సొంతమని ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు గిడుగుని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు రఘురాజు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారు. తెలుగు భాష మనకు రెండు కళ్ళు లాంటిదని, ఆంగ్ల భాష కళ్లద్దాలు వంటిదని ఉదహరించారు. ఆంగ్ల భాష మోజులో పడి తెలుగు భాషను విస్మరించడం మన కళ్ళను మనమే పొడుచుకున్నట్లు అవుతుందని అన్నారు. తెలుగు పద్యాలు వల్లి వేయడం వల్ల ఎంతో అనుభూతి కలుగు తుందని, ప్రతి ఒక్కరూ తెలుగు గ్రంథాలు చదవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి, తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, కవియిత్రి మొల్ల, తెలుగు తల్లి, అల్లూరి సీతారామరాజు, గిడుగు రామ్మూర్తి పంతులు, ఆదికవి నన్నయ, తిక్కన, ఎర్ర ప్రగడ వంటి వేష దారణలను వేయించి అలరింపజేశారు. వేషధారణ వేసిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాజు, శంకర్రావు, సూర్యకుమారి, శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త అశ్విని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**పూసపాటిరేగ, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధ పడుతూ, వారికి నాణ్యమైన వైద్యాన్ని చేయించుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వం స్వాంతన కల్పించడం అభినందనీయమని మార్కెఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని చోడమ్మ అగ్రహారం పంచాయతీ దిగువ పోరం గ్రామానికి చెందిన గుడివాడ రామారావుకు అనారోగ్యంతో బాధపడడంతో కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.76వేలు మంజూరు అయ్యాయి. పుంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధిని పోలిపల్లి గ్రామంలో కర్రోతు బంగార్రాజు తన స్వగృహంలో మండల పార్టీ నాయకులైన ప్రసాదరావు, శంకర్రావు, ఆనంద్, మోహన్ సమక్షంలో చెక్కును బాధితులకు బంగార్రాజు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

# వినాయక మండపం వద్ద అన్నసంతర్పణ



**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వినాయక నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా శుక్రవారం సుమారు 3 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. వైస్సార్ పార్టీ జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్, రెడ్డి దాము, రాము, రెడ్డి సురేష్, గణేష్, సత్తి, వెంకీ పాల్గొన్నారు.

# ముట్నూరికి ఘన సత్కారం



**బొబ్బిలి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు.శుక్రవారం ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో విజయనగరం జిల్లా ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షునిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,పెంట ప్రధానోపాధ్యాయులు ముట్నూరు వేణు గోపాల రావు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏ పి టి ఎఫ్ శ్రేణులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ముట్నూరు వేణు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు నాపై నమ్మకంతో మూడవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నారని వారినమ్మకాని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిటీఎఫ్ సభ్యులు చిన్నారావు,మూఢడ్ల శ్రీని వాసరావు, కృష్ణ మోహన్ అర్ ఎన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభ చిన్న శ్రీను క్రికెట్ టోర్నమెంట్ వేడుకలు



**విజయనగరం టౌన్ ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** భీమిలి ఫుడ్ బాల్ గ్రౌండ్ లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ. పి. జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తన కుమార్తె అయిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తే 29.08.2025ది నుండి తే 04.09.2025ది వరకూ జరుగు చిన్న శ్రీను ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ ను తాను స్వయంగా ప్రారంభించారు. ఈ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు 1) మొదటి స్థానం బహుమతి : రూ.50000, 2) రెండవ స్థానం : రూ.30000, 3) మూడవ స్థానం బహుమతి : రూ.15000 బహుమతి ప్రదానం చేస్తామని చెప్పారు. అదేవిధంగా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగ పడతాయన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి చేరడానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడలు వల్ల దేహధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి కూడా ఉపయోగ పడుతుందన్నారు.

# గుట్టుచప్పుడుగా 'ఎక్సైజ్' తనిఖీలు

## వెలుగుచూడని నిజాలు.....

**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సిండికేట్ మార్క్ తో జరుగుతున్న చీఫ్ లిక్కర్ వ్యవహారంలో ఎక్సైజ్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు కంటితుడుపు చర్యల్లో భాగంగా గుట్టుచప్పుడుగా తనిఖీలు నిర్వహించిన తీరు అందరిని విస్మయానికి గురిచేస్తోంది. సిండికేట్ మార్క్ వ్యవహారంలో అందరి భాగస్వామ్యం ఈ తనిఖీలతో తేటతెల్లమైందన్న భావన స్థానికుల్లో కలుగుతోంది. చీపురుపల్లి మండలంలో ఎక్సైజ్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ చేపట్టిన తనిఖీల్లో సిండికేట్ మార్క్ తో ఒక్క మద్యం సీసా లభించకపోగా సాధాసీదా మద్యం సీసాలను మూడుచోట్ల మద్యం బెల్టు దుకాణాల్లో పట్టుకొని కేసులు నమోదు చేసినట్టు తెలిసింది. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్న చందంగా ఎక్సైజ్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిస్తోంది. అయితే ఎక్సైజ్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు వచ్చి కేసులు నమోదు చేసిన విషయాన్ని కూడా బయటకు పొక్కనీయకుండా అధికారులు, మద్యం వ్యాపారులు రహస్యంగా ఉంచడం పలు అనుమానాలకు ఉతమిస్తోంది. నియోజకవర్గంలోని అన్ని మద్యం దుకాణాలను సిండికేట్ చేస్తూ సిండకేట్ మార్క్ తో చీప్ లిక్కర్ మార్కెట్లో దొరకనీయకుండా గొలుసుకట్టు దుకాణాలకు తరలిస్తు అధిక ధరలకు విక్రాయిస్తూ అధిక లాభాలను ఆర్జించే మద్యం దుకాణాల యజమానులకు అటు పాలకులు, ఇటు అధికారులు హితోధికంగా తోడ్పాటు అందించడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్టు దుకాణాలు లేవు అని చెప్పే కూటమి పెద్దలకు ఎక్సైజ్ విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు పెట్టే కేసులే సమాధానం చెబుతున్నాయి గ్రామాల్లో బెల్టు దుకాణాల్లో మద్యం పారుతుందని. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించి సిండికేట్ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సాయం అన్నవారికి బంగార్రాజు బాసట

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా భారీగా చెక్కుల పంపిణీ



**భోగాపురం, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గంలో మనసున్న మారాజు ఎవరు అంటే బంగార్రాజు అని ఠక్కున చెప్పక తప్పదు. ఎందుకంటే అతనికి పదవితో సంబంధం లేదు దయ, దాతృత్వం, సహాయార్థం ఈ మూడే ఆయనకు తెలిసిన సద్గుణాలు. చేపట్టిన పదవికి న్యాయం చేస్తూనే మరోవైపు నియోజకవర్గంలో పలు సమస్యలపై దృష్టి సారించి ముందుకు దూసుకెళ్తున్నారు ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు.. ఆపదలో ఉన్నవారికి అక్కున చేర్చుకునే పథకం ముఖ్యమంత్రి సహాయనిధి. దీని ద్వారా శుక్రవారం మూడు మండలాలకు చెందిన పలువురు బాధితులకు ఆయా మండల నాయకుల ఆధ్వర్యంలో భోగాపురం మండలంలోని పోలిపల్లిలో చెక్కులను అందజేశారు. పూసపాటిరేగ మండలం సిహెచ్ అగ్రహారం గ్రామానికి చెందిన గుడివాడ రామారావుకి రూ. 76,061, వెల్దురు గ్రామానికి చెందిన దారపు పెంటయ్య రెడ్డికి రూ.74,050, ?డెంకాడ మండలం డి.తాళ్ళవలస గ్రామానికి చెందిన చొప్ప వరహాలుకి రూ. 1,28,948 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, టిడిపి నాయకులు మైలపల్లి సింహాచలం, దంగా భూలోక, అట్టాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛనుకు ఆన్‌లైన్‌లో అప్పీల్‌కు 30 చివరి తేదీ



**పార్వతీపురం, ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పింఛను విచారణకు వచ్చిన వారికి నోటీస్ లు జారీ చేయడం జరిగిందని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి తెలిపారు. నోటీసులు అందుకున్న అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆన్ లైన్ లో అప్పీల్ చేయవచ్చున్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత కలిగి అప్పీల్ వేసిన వారికి ఒకటవ తేదీన పింఛను పంపిణీ జరుగుతుందని ఆమె చెప్పారు.

## మరుపెంటలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**గరుగుబిల్లి , ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్స వాలలో భాగముగా మండల పరిధి లోని మరుపెంట గ్రామంలో శుక్ర వారం అన్న ప్రసాద వితరణ కార్య క్రమంను నిర్వహించారు. ఈమేరకు గ్రామంలోని రామమందిరం వద్ద నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగముగా భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మలలు ప్రారంభిం చారు.వినాయక చవితి ఉత్సవాలు సందర్భముగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.అదే విధంగా గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా నిర్వహిం చిన ఆటల పోటీలలో భరత్, గిరీష్ , జ్యోత్స్న, నవ్యశ్రీ, చాందిని, పద్మ, అనురాధ, దీపిక, తేజ, జోహిత్ , అక్షయ్ గౌరి,తారక్ తదితరులు పాల్గొన్నారు.ఇందులో విజేతలుగా నిలిచిన పిల్లలకు గులాబీ మొక్క లను ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మలలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గంట రామి నాయుడు, ఏగిరెడ్డి సూర్యనారాయణ, గొట్టాపు శంకరరావు,గులిపల్లి రామారావు,దొగ్గ ధనుంజయరావు, గొట్టాపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భజన గురువు సూర్యనారాయణశర్మకు సన్మానం

### శ్రీసంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో సత్కారం

### గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ తదితరులు



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో శ్రీ సంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి త్రిరాత్రి మహోత్స వాలలో భాగముగా గురువారం రాత్రి భజన కార్యక్రమంను నిర్వహించా రు.భజన కార్యక్రమంలో భాగంగా భజన గురువు అయినటువంటి బంకుపల్లి సూర్యనారాయణ శర్మకు శ్రీ సంతోషిమాత యూత్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఈసం దర్భంగా శ్రీసంతోషిమాత యూత్ సభ్యులతో పాటు, గ్రామపంచాయతీ సర్పంచ్ బొంత మహేశ్వరరావు (మహేష్) తదితరులు సూర్యనారా యణశర్మకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతర మహేశ్వరరావు (మహేష్)మాట్లాడుతూ గ్రామంలోని రామమందిరంలతో పాటు, వినా యకచవితి ఉత్సవాలలో బంకుపల్లి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు సూర్యనారాయణశర్మ ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతాడ రుద్రకోటేశ్వ రరావు, రెడ్డి సింహాచలంనాయుడు, ఆర్ తవిటినాయుడు, ఆర్ అప్పల నాయుడు, ఆర్ షణ్ముఖరావు, ఎం సూరపు నాయుడు, ఆర్.రమేష్ నాయుడు ,ఏ శ్రీనువాసరావు, కోడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ నెంబర్ 3 కు ప్రత్యామ్యాయం కల్పించాలి

### స్పెషల్ డిఎస్సిని ప్రకటించి గిరిజన అభ్యర్థులను ఆదుకోవాలి.

### ఆదివాసీ గిరిజనసంఘం, ఎస్ఎఫ్ఐ యువజన సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 29 (మేజర్ న్యూస్) :** జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయం కల్పించి, స్పెషల్ డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ గిరిజన అభ్యర్థులను ఆదుకోవాలని ఏపి ఆదివాసి గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గుమ్మలక్ష్మిపురం మండల కేంద్రంలో గల ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలు ముందు అరకు బహిరంగ సభలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్యాయం తీసుకువస్తామని, గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. కానీ గతంలో ఇచ్చిన 16,347 డీఎస్సీలో ఎలాంటి స్పెషల్ డిఎస్సి ప్రకటించకుండా విడుదల చేయడం చాలా బాధాకరం అన్నారు. దీనివల్ల గిరిజన యువత తీవ్రంగా నష్టపోతున్నారని, నిరుద్యోగం పెరిగిపోతుందని తక్షణమే జీవో నెంబర్ 3 కి ప్రత్యేమ్యాయం ప్రకటించి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.సెప్టెంబర్ 1 వ తేదీన జీవో నెంబర్ 3 ప్రత్యామ్యయం చూపాలని, గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో జరగబోయే నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగులు గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు పాల్గొని జయప్రదంచేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ, పి.తిరుపతిరావు, వెంకట్రావు, యువజనసంఘం నాయకులు ఏం.సన్యాసి,బి.సత్యం ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్,గంగారావు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో దళితుల ఐక్యతపై బిజెపి, మోడీ కుట్ర

### మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్




పార్వతీపురం, ఆగస్టు 29, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణతో దళితుల ఐక్యతపై బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర పన్నుతున్నారని, ఈ కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాగస్వాములుగా ఉన్నారని మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక రైతు బజారు వద్ద గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాల సామాజిక వర్గంపై పగబట్టి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన్ని వేసుకుని నడిపిస్తున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయని, దళితులను ముఖ్యంగా మాలలను హెూల్సేల్గా వాడుకున్నరన్నారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి కూడా కనీసం నోరు మెదపకపోవడం ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నరేంద్ర మోడీ కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలోపడ్డారన్నారు. మోడీ అతని గుజరాతి పరివారం మొత్తం ఎలక్షన్ కమిషన్ పావుగా వాడుకుని దొంగతనంగా గెలిచి, తన పబ్బం గడుపుకుంటూ ఉన్నారన్నారు. రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి, అందులో వాటాల కోసం కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఈ ఎస్సీ వర్గీకరణ తలపైకి తేవడం జరిగిందని, ఈ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మోడీ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఎలక్షన్లు రద్దుచేసి స్వతంత్రంగా బ్యాలెట్ పేపర్ తో గెలిచి తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, బిజెపి కుల, మతాల పేరుతో ప్రజలను విభజించి పాలించే పద్ధతి ఎంతో కాలం కొనసాగదన్న విషయాన్ని బిజెపి గమనించాలన్నారు. అపూర్వ సహెూదరులు, గురు శిష్యులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి ఇద్దరు కూడా మాల సామాజిక వర్గం పై సాధిస్తున్న కక్ష సాధింపు విషయంలో ఇకనైనా పునర్ ఆలోచన చేసుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ తప్పు వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమేనని, శాంతియుత నిరంతర పోరాటం, పార్లమెంట్లో అమెండ్మెంట్ చేసేవరకు, ఇప్పుడు ఇచ్చిన ఏడుగురు జడ్జిల తీర్పును 11 జడ్జిల, అంతకన్నా ఎక్కువ జడ్జిలతో ఈ తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు రేగిడి రామకృష్ణ, దుర్గా ప్రసాద్, సూర్ల వెంకట రమణ, మజ్జి సతీష్, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సర్పంచ్ మహేష్ సహకారం అభినందనీయం

- శ్రీసంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ మహేష్ కు సన్మానం
- కార్యక్రమాలకు తనవంతు ప్రోత్సాహం అందిస్తున్న సర్పంచ్ మహేష్



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తన వంతు సహకారం అందించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండడం అభినందనీయమని భజన బృందం గురువు బంకుపల్లి సూర్య నారాయ ణశర్మ అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శ్రీ సంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకచవితి త్రిరాత్రి మహెూత్సవ ములలో భాగముగా గురువారం రాత్రి భజన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మహేష్ ను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా శ్రీసం తోషిమాత యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) శాలువ కప్పి సత్కరించా రు.అనంతరం సన్మాన గ్రహీత మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహే శ్వరరావు (మహేష్) మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో అధ్యా త్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిం చేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో శ్రీసంతోషిమాత యూత్ సభ్యులు రెడ్డి సింహాచలంనాయుడు, ఆర్ తవిటినాయుడు, ఆర్ అప్పలనా యుడు, ఆర్ షణ్ముఖ రావు, ఆర్ రమేష్ నాయుడు ,ఎం సూరపు నాయుడు, ఏ శ్రీనువాసరావు, కోడి వెంకటరమణ,తదితరులు పాల్గొ న్నారు.

# తెలుగు భాషను పరిరక్షించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** సామాన్యులకు సైతం తెలుగును వ్యవహారిక భాషగా కృషి చేసిన మహానుభావుడు గిడుగు రామ్మూర్తి అని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. అటువంటి మహనీయుడు ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గొప్ప విశేషమని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు , బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి అని అన్నారు. గిరిజన సవర బాషకు లిపిని అందించారని, వారి కృషి ఫలితంగా భాష పేరుతో దేవాలయం ఉండటం గర్వకారణమని ప్రశంసించారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి , తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జయంతినే మాతృ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. తెలుగు వికాసానికి పాటుపడిన కందుకూరి విరేశలింగం , గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి చరిత్రలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు కృషి చేసిన తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, తెలుగు భాష చిరస్థాయిగా ఉండాలని ఆకాంక్షించారు. తెలుగులో ప్రబంధ, భక్తి, ఆధునిక కావ్యాలు ఉన్నప్పటికీ మనకున్న సాహితీ, కవి సంపదను కాపాడుకోవాలని అన్నారు. మనుషుల మధ్య తత్సంబంధాలు భాషతో పెరుగుతాయని, అటువంటి తెలుగును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ ఆలపించిన తేనెల తేటల మాటలతో మన దేశ మాతను కొలిచెదమా గీతానికి, రచయిత చింతా అప్పలనాయుడు వినిపించిన కవితకు, మరో రచయిత మల్లిపూడి జగదీశ్వరరావు ఆలపించిన మా దేశం భారతదేశం గీతం, జీసీడిఓ భారతి ఆలపించిన తేనె కన్నా తీయనిది తెలుగు బాష గీతాలకు ఆహుతులు ముగ్దులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ డి.సీహెచ్.శర్మ తెలుగు బాష పట్ల ఔన్నత్యాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కవులకు, రచయితలకు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై. నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్. భాస్కరరావు, ఐసీడిఎస్ పీడీ టి.కనకదుర్గ, , గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, సిరికి స్వామినాయుడు, పక్కి రవీంద్రనాథ్, పాలకొల్లు రామలింగస్వామి, చందనపల్లి గోపాల్, పల్లా రోహిణి కుమార్, ఇతర జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్ల అప్పీల్‌కు నేటితో గడువు పూర్తి

### ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** నోటీసులు అందుకున్న దివ్యాంగులు పింఛన్లకు సంబంధించి శనివారం సాయంకాలంలోగా ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంద ని మండల పరిషత్ అభివృద్ధి అధి కారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో శు క్రవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు.మండల పరిధి లోని ఆయా గ్రామాల్లోని దివ్యాంగుల పింఛన్లు అందుకున్న వారికి నోటీసు లను అందజేయడం జరిగిందన్నారు. ఈ మేరకు నోటీసులు అందుకున్న దివ్యాంగులు శనివారం సాయం కాలం అయిదు గంటలలోగా ఆన్ లైన్ లో అప్పీల్ చేసుకోవాల్సి ఉంద ని ఎంపిడిఓ పైడితల్లి పేర్కొన్నారు. అర్హత కలిగిన దివ్యాంగులు ఆపిల్ చేసుకున్న మేరకు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి పింఛన్లను పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు.నోటీసులు అందుకున్న దివ్యాంగులు ఆన్ లైన్ లో నమోదు చేయని యెడల పింఛ న్లు మంజూరు జరగవని ఈసందర్భం గా ఎంపిడిఓ పైడితల్లి తెలిపారు.

## లడ్డు ప్రసాదం దక్కించుకున్న శంకర్



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో నిర్వహిం చిన వినాయక చవితి మహెూత్సవాలలో భాగముగా శుక్రవారం నిర్వహిం చిన వేలంపాటలో లడ్డు ప్రసాదమును గ్రామానికి చెందిన సిహెచ్ శంకర్ దక్కించుకున్నారు.గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ఆధ్వర్యంలో వినా యక చవితి త్రిరాత్రి మహెూత్సవా లను ఘనంగా నిర్వహించారు. అయితే గణనాడుడిని ప్రతిష్టించే సమయంలో లడ్డు ప్రసాదమును భక్తులు సమర్పించారు. ఈమేరకు శుక్రవారం లడ్డు ప్రసాదముకు నిర్వహించిన వేలంపాటలో గ్రామా నికి చెందిన సిహెచ్ శంకర్ పదివేల రూపాయలకు లడ్డు ప్రసాదమును దక్కించుకున్నారు.వేలంపాటలో అత్యధికంగా పాటను పాడి లడ్డు ప్రసాదమును కైవసం చేసుకున్న సిహెచ్ శంకర్ ను తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ తదిత రులు అభినందించారు.మూడు రోజులపాటు నిర్వహించిన త్రిరాత్రి మహెూత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ఈకార్యక్రమంలో గౌరు నాయుడు,ధనుంజయ్,చిన్నము నాయుడు,పోలినాయుడు,రుషి, ప్రసాద్ రవి, నరేష్, గోపి, దివాకర్, సింహాచలంనాయుడు, పరిశినాయుడు, శంకర్రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిభద్ర రామాలయం వీధిలో అన్నప్రసాద వితరణ

### శ్రీగణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

### పాల్గొన్న సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి శెట్టి శ్రీనివాసరావు తదితరులు

**గరుగుబిల్లి , ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవా ల్లో భాగముగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో శుక్రవారం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్య క్రమంను నిర్వహించారు.ఈమేరకు గ్రామంలోని రామాలయం వీధిలో గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్స వాలు సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించ డం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.రామాలయం వీధిలోని గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరిం చారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, శెట్టి శ్రీనివాసరావు, ముడిలి శంక ర్రావు,గణేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రావుపల్లి గ్రామంలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

### సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు

### పాల్గొన్న సర్పంచ్ బొంతాడ మహేష్ తదితరులు



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో శ్రీసంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వ హిస్తున్నారు.ఈమేరకు గ్రామంలోని పెద్ద వీధితోపాటు ఆయా వీధులలో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించా రు.ఈసందర్భంగా అర్చకులు బంకుపల్లి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి.పూజా కార్యక్ర మాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పూజా కార్యక్ర మంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహ కులు ఉచిత ప్రసాదమును పంపిణీ చేశారు.శ్రీసంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినా యక చవితి ఉత్సవాలలో పాల్గొన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తదితరు లు ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింతాడ రుద్రకోటేశ్వరరావు, రెడ్డి సింహాచలంనాయుడు, ఆర్.తవిటి నాయుడు,ఆర్ షణ్ముఖరావు ,ఎం సూరపునాయుడు,ఆర్ రమేష్ నాయుడు, ఏ శ్రీనివాసరావు, కోడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బివిపురంలో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం

### మూడు రోజులు నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు

### తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

### నిమజ్జనంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జనం కార్యక్రమము ను ఘనంగా నిర్వహించారు.ఈమేర కు మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వ హించారు.మూడు రోజులపాటు నిర్వహించిన త్రిరాత్రి మహెూత్స వాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధుల లో మేళ తాళాలతో తిరువీధి మహెూత్సవము ఘనంగా జరిగింది. తిరువీధి మహెూత్సవం సందర్భంగా ఘణనాథునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరువీధి మహెూ త్సవం అనంతరం గ్రామం సమీపంలోని చెరువులో నిమజ్జనం కార్య క్రమము జరిగింది.మూడు రోజులు పాటు నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్, గౌరునాయుడు,ధనుంజ య్, చిన్నమునాయుడు, పోలి నాయుడు,రుషి, ప్రసాద్ రవి, నరేష్, గోపి, దివాకర్, సింహాచలంనాయుడు, పరిశినాయుడు, శంకర్రావు,తది తరుల ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం కార్యక్రమంను నిర్వహించారు.

## కమీషనర్ పల్లి నల్లనయ్యకు గిడుగు రామ్మూర్తి పురస్కారం



**విజయనగరం టౌన్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పురస్కారం తనకు లభించడం మరువలేని ఆనందాన్నిచ్చిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈరోజు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఉడా చిల్డ్రన్స్ థియేటర్ లో నిర్వహించిన సభలో ఆయనకు గిడుగు రామ్మూర్తి పురస్కారంతో సత్కార కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, పల్లి నల్లనయ్యకు గిడుగు రామ్మూర్తి పురస్కారంతో పాటు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేసి ఉచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత పల్లి నల్లనయ్య మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి పురస్కారం లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు రామ్మూర్తి ఆశయ సాధనకు ఎందరో కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే ఒరవడిలో తన వంతు సహకారంగా గేయ రచనలు చేస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఇది గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున పురస్కార ప్రదానం చేయడం మరువలేనిదని అన్నారు. ప్రతి ఇంట తెలుగు పరిఢవిల్లాలని, ప్రాచీన భాషకు ప్రాకృతకమైన విఖ్యాతి లభించాలని మనసారా ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పల్లి నల్లనయ్య ఇప్పటివరకు చేసిన గేయ రచనలపై పలువురు ప్రశంసలు కురిపించారు.

## వసతి గృహా విద్యుదీకరణ పనుల పరిశీలన
### – సూర్య ఎఫెక్ట్



**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** సంఘీక సంక్షేమ బాలుర వసతి గృహ మరమ్మత్తు పనులను గ్రామీణ వసతి గృహాల సంక్షేమ అధికారి వివిఎల్ఎం స్వరూప కుమారి శుక్రవారం పరిశీలించారు. 'వసతి గృహానికి నాణ్యత లేని విద్యుదీకరణ ' అన్న శీర్షికతో ఇటీవల సూర్య దినపత్రికలో వచ్చిన కదనానికి స్పందించిన అధికారులు పనులను పరిశీలించారు. మంజూరైన, జరుగుతున్న పనులకు పొంతన లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహ ప్రాంగణం నుంచే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. పనులను టెండర్ నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చెయ్యాలని సూచించారు. ఆమెతో పాటు వసతి గృహ సంక్షేమ అధికారి మంగళగిరి శ్రీనివాసరావు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయలు



**చీపురుపల్లి ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కదనం మేరకు నాదెళ్ల శ్రీనివాసరావు, మదీనా ద్విచక్ర వాహనం పై శ్రీనివాసరావు ఇంటికి వస్తుండగా, చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎదురుగా బైక్ మెకానిక్ స్పీడుగా బైక్ పై వచ్చి ఢీ కొట్టాడు. దీంతో మదీనా, శ్రీనివాసరావులు డివైడర్ పై పడిపోవడంతో మదీనాకు స్వల్ప గాయాలు కాగా శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్ తలపై తీవ్ర గాయలవ్వడం పరిస్థితి విషమంగా ఉండడంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేసారు.

# ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా సైబర్ నేరాలను అరికట్ట వచ్చు
### – విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**బొబ్బిలి, ఆగష్టు 29: మేజర్ న్యూస్ :** ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా సైబర్ నేరాల ను అరికట్ట వచ్చని విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి పోలీసు స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బొబ్బిలి పరిధిలో నేరాల నియంత్రణకు సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని, గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు పాత బొబ్బిలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి, సిబ్బందికిశ ఎస్పీ దిశా నిర్దేశం చేసారు.అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ బొబ్బిలి పోలీసు స్టేషన్ సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు బిల్డింగ్ లోని గదులను, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న వాహనాలను పరిశీలించి, ఆయా వాహనాలు ఏ కేసులో సీజ్ చేసారన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం సీజ్ చేసిన వాహనాలను డిస్పోజ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. వార్షిక తనిఖీకి బొబ్బిలి విచ్చేసిన జిల్లా ఎస్పీ కి డిఎస్పీ జి.భవ్య రెడ్డి పూల మొక్కను అందించి స్వాగతం పలకగా, పోలీసుల నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ – సైబరు నేరాలను నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడమే




ప్రధానమని, అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సైబరు నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదవుతున్న కేసుల తీరును జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామాల్లో

పల్లెనిద్ర చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని నియంత్రించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పేకాటలు, కోడిపందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.అనంతరం, జిల్లా ఎస్పీ రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏవిధంగా రిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీలించారు. జనరల్ డైరీ, సెంట్రీ బుక్కు, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబ్ స్ట్రాక్ట్, క్రైం చార్టు, సిడి ఫైల్స్ను తనిఖీ చేసారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తునువేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారంలో ఒకరోజున వారిని స్టేషనుకు పిలిపించి, కౌన్సిలింగు చేయాలన్నారు. పోలీసు స్టేషను నూతనంగా ఇచ్చిన కంప్యూటర్స్ను జిల్లా ఎస్పీ పరిశీలించి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. నేరాలను నియంత్రించేందు ఈ పహారాతో కట్టుదిట్టమైన చర్యలు చేయాలన్నారు. పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. అక్కడ సిబ్బంది వాహన తనిఖీలు చేపడుతున్న తీరును జిల్లా ఎస్పీ పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసారు. అదే రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని, కాషనరీ బోర్డులు, లైటింగు, రేడియం స్టిక్కర్లను అతికించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ గారు స్టేషను సందర్శించిన సమయంలో బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, బొబ్బిలి సిఐ సతీష్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, బొబ్బిలి ఎస్ఐలు జ్ఞాన ప్రసాద్, రమేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుగా ఉన్నారు.

## ఘనంగా తెలుగు బాషా దినోత్సవం



**లక్క వరపు కోట, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తెలుగు బాషా దినోత్సవంను ఆయా పాఠశాలల ఎచ్ ఎం ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగు బాషా ఉదయం పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు బాష అభివృద్ధి కోసం అయన చేసిన త్యాగం వివరించారు అలాగే తెలుగు బాష పై పలు పోటీలు నిర్వహించడం జరిగింది అలాగే తెలుగు ప్రజల వాస్తవ వేసాధారణ పై విద్యార్థులకు పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు పంచె లుంగీ అమ్మాయిలు లంగా వోణి లు ధరించి తెలుగుదనం ఉట్టి పడేలా తయారై వచ్చి చూపరులను కట్టి పడేసారు ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా తెలుగు మన మాతృ బాష అని తెలుపుతూ తెలుగు బాష యొక్క గొప్ప దనాన్ని ప్రపంచ విపని లో తెలుగు బాషకు తెలుగు లో వెలువడిన రచనలకు సాహిత్యం కీ వున్నా విలువ ని విద్యార్థులకు వివరించారు మాతృ బాషా లో మాట్లాడటం నమోసి గా భావిస్తే మనల్ని కన్న తల్లి ని నా తల్లి కాదు అని అవమానించినట్లే అన్నారు పరబాషా వ్యామోహం లో పడి మాతృ బాషని మరచి పోకూడదు అని ఉద్యోగం కోసం బ్రతుకు తెరువు కోసం నేర్చుకున్న బాష కంటే మాతృ బాషకి విలువ ఇవ్వాలని పిలుపు నిచ్చారు జమ్మా దేవి పేట లో ప్రిన్సిపాల్ విజయకుమార్ పాత్రో కొట్యాడ హైస్కూల్లో ఎచ్ ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా వసాది



**నెల్లిమర్ల, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు వసాది సూర్య నారాయణ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమాల శ్రీని వాసరావు సూర్యనారాయణ కి గురువారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సూరిబాబుమాస్టర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి, విజయనగరం జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు దంతినాడ అప్పలాచారి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయనని, బీసీల అభివృద్ధికి పనిచేస్తానని తెలియజేశారు.

## అమర్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**విజయనగరం టౌన్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ :** పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద గల అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ వి ఇందుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని దాన్ని మనం ఎన్నడూ మరవకూడదన్నారు. మనం ఎక్కడికి వెళ్లినా తెలుగు భాష యొక్క విశిష్టతను తెలపాలన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారికి ప్రతి అంశం యొక్క గొప్పతనం తెలుస్తుందన్నారు. పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్య తో పాటు ఇటువంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. రాంబాబు వైస్ ప్రిన్సిపల్ ఏ. శారద తదితరులు పాల్గొన్నారు.

# కుమారన్న,సీతారాముల స్మారక సభను జయప్రదం చేయాలి

### బొడ్డపాడులో వాల్ పోష్టురు,కరపత్రం ఆవిష్కరణ




**పలాస, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 10వ తేదీన విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ కుమారన్న,ఉద్యమ సహచరుడు సీతారాముల 27వ స్మారక సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపైన దమనకాండ సాగుతున్న హిందూ మతోన్మాద ఫాసిజం పడగవిప్పి నాట్యమాడుతున్నదని, ఆదివాసీలను అంతం చేసి సహజ వనరులను బహుజాతి సంస్థలకు అప్పగించడానికి ఆరెస్సెస్ బీజేపీ పాలకులు ఆదివాసీలను మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా చంపుతున్న ఈ కాలంలో 27 సంవత్సరాల కిందట పలాస మండలం లొత్తూరు పంచాయతీ పెదగంతరలో కామ్రేడ్ కుమారన్నను పట్టుకుని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారని అన్నారు.ఆదివాసీల కోసం,పీడిత ప్రజల కోసం విప్లవమే ఆశగా శ్వాసగా జీవించిన కామ్రేడ్ కుమారన్నను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసినప్పుడు కూడా విప్లవ ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాలేదని అన్నారు.27వ స్మారక సభ వాల్ పోస్టర్, కరపత్రాన్ని పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ యం.యల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవ రావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్,పార్టీ ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ,జుత్తు వీరాస్వామి,ఎం.వినోద్,విపాపయ్య,ఆర్.మాధవరావు,ఎం భీమారావు పి.కుసుమ,బి ఈశ్వరమ్మ,యస్.జగన్,బి.గోపి,అప్పయ్య, జానకమ్మ,గీత, తాతారావు, ఎం.నారాయణ,రామారావు,లక్ష్మణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్

### కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ స్వీకరణ



**పలాస, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశించారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు.అర్జీలు స్వీకరించిన వినతులను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజా ఫిర్యాదులు ల్లో పౌర సంబంధాలు,కుటుంబ,ఆస్తి గొడవలు,మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు ఫిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

# నగదు పురస్కారం బహుకరించిన పూర్వ విద్యార్థులు



**సారవకోట, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978 మరియు 1979 సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇదే పాఠశాలలో పూర్వప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పూర్వకీర్తిశేషులు కీర్తిశేషులు సీవీ కృష్ణారావు తనయుడు సివి రామగోపాల్ మరియు లకినేని శ్రీనివాసరావు అడ్వకేట్ పూర్వ విద్యార్థులుఇరువురు ఈ పాఠశాలకు శు క్రవారం వచ్చి ఈ ఏడాది 2025 సంవత్సరం మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అధిక ఉత్తీర్ణత శాతం సాధించిన నలుగురు విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు స్థానిక హెచ్ఎం మరియు ఎంఈఓ ఎంవి రమణ లతో కలసి అందించారు నగదు తో పాటు మెమొంటోలు అందించారు తంగుడు జ్యోతిస్600 మార్కులకు 556 స్కూల్ ఫస్ట్ ద్వితీయ స్థానం సురపు త్రివేణి 550 మార్కులు తృతీయ శ్రేణి శృంగా హర్షిత్ 542 కొండాల విజయలక్ష్మి నాలుగవ స్థానం 500 మార్కులు ఉత్తీర్ణత శాతం ప్రథమ మరియు ద్వితీయ శ్రేణులకు 5000 నగదు చొప్పున సివి రామగోపాల్ బహూకరించారు తృతీయ మరియు నాలుగవ శ్రేణులకు 3000 నగదు చొప్పున లకినేని శ్రీనివాసరావు బహూకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ఎం రామకృష్ణారావు ఎంఈఓ ఎంవి రమణ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సత్యారావు స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు ప్రతి ఏడాది కొనసాగిస్తున్నారు.

# తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా మంత్రి అచ్చెన్న నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి మాట్లాడే భాష, రాసే భాష ఒకటే కావాలని తపించి.. ఆ దిశగా వ్యావహారిక భాషోద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగుజాతి ఎన్నడూ గిడుగు రామ్మూర్తి సేవలను మరువకూడదని పేర్కొన్నారు. వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడ్కెన గిడుగు రామ్మూర్తి స్ఫూర్తిని తెలుగు భాషాభిమానులు ఎన్నటికి మరువరని తెలిపారు. మన మాతృభాషను దూరం చేసేవిధంగా ఉన్న వ్యక్తుల తీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు : పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పొందర కూరాకుల ఛైర్మన్ దామోదర నరసింహ,తదితరులు మంత్రి వర్యులను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులను ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం శ్రమించిన వారికి తగిన గర్తుంపు వస్తుందని మంత్రి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, ఆగష్టు 29, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మండలంలో గాజుల కొల్లివలస, జొన్నవలస, మునగవలస గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో విద్యుత్ లైన్ల మార్చుట, నిర్వహణ పనులు నిర్వహించడం వలన ఈ అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించాలని సూచించారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు



**సారవకోట, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం సవర వంతు గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాల వద్ద పాతపట్నం గ్రామానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పార్సెల్ రామరాజు ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం జయసత్య అధ్యక్షతన తెలుగు భాష దినోత్సవం శుభ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన పూలమాలలు వేసి ఆయన జీవిత చరిత్ర గురించి తెలుగు భాషా గొప్పతనం గురించి తెలుగు భాష 1966వ సంవత్సరము నుండి రాష్ట్ర అధికార భాషగా నిర్వహించుకుంటున్నామని అలాగే జాతీయ హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో తో క్రీడలు పోటీలు వక్తృత్వ పోటీలునిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు 1912 వ సంవత్సరము నుండి ఈయన జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటున్నామని 1928, 1932, 1936 సంవత్సరాలలో జాతీయ హాకీ ఒలంపిక్స్ క్రీడలలో స్వర్ణ పథకాలు సాధించారని వివరించారు అనంతరం విశ్రాంత క్రీడా ఉపాధ్యాయులు తాతారావు వనజాక్షి లకు సన్మానించారు మరియు తెలుగు భాష ఉపాధ్యాయులకు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంవి రమణ స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి



**పలాస, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్క విద్యార్థి లోను కలిగి ఉండాలని పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్యసాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా.రామేశ్వర రావు కోరారు.శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం (నేషనల్ స్పోర్ట్స్ డే) సందర్భంగా ఎన్ ఎస్ డి ఆకృతిలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు కూర్చొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వర రావు మాటలాడుతూ.. విద్యార్థి దశలో క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని తద్వారా వారిలో నిర్లిప్తత పోయి ఉత్తేజ, ఉత్సాహాలు మెరుగుపడతాయని తెలియచేస్తూ..పి.ఈ.టి లు కిరణ్,గురునాథ్ లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుదీప్,మురళి తోపాటు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లని వ్యతిరేకించండి :సీపీఎం



**అచ్యుతాపురం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** విద్యుత్తు సంస్కరణలను వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరంలో చలో హైదరాబాద్ నిర్వహించిన ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులు కాల్పులు జరిపింది ఈ కాల్పుల్లో బాలస్వామి, సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి ముగ్గురు యువకిశోరాలను అప్పటి ప్రభుత్వం పోట్టణ పెట్టుకుంది నేటికీ 25 సంవత్సరాలు అయింది వారు త్యాగాన్ని గుర్తు చేస్తూ ఈరోజు అచ్యుతాపురం, పూడిమడక గ్రామంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ఆర్ రాము, సభ్యులు కే సోమనాయుడు మాట్లాడుతూ ఆనాడు విద్యుత్ సంస్కరణలపై పోరాడి ప్రజలపై భారాలు పడకుండా విజయం సాధించారు నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్ళీ విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి పేద, బడుగు బలహీన ,మధ్య తరగతి ప్రజలపై స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్తు చార్జీలు సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలను మరింత దోపిడీ చేయడం కోసం స్మార్ట్ మీటర్లు పెడుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని లోకేష్ నినాదం ఇచ్చారు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక షాపులకి స్మార్ట్ మీటర్లు పెట్టారు వీటిని వెంటనే ఉపసరించుకోవాలని లేదంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూడిమడక శాఖ కార్యదర్శి చాపల తాతయ్య దుర్గ సోములు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద విద్యుత్ జాగ్రత్తలు

### ఏపీఈపీడీసీఎల్ ఎస్ ఈ జి ప్రసాద్

**మునగపాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వినాయక చవితి మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు అనకాపల్లి సర్కిల్ ఎస్ఈ జి ప్రసాద్ తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఉమ్మడి ఆదేశాల మేరకు ప్రజలకు, భక్తులకు, మండప నిర్వాహకులకు విద్యుత్ భద్రతా సూచనలు అందజేస్తున్నామని ఎస్ఈ తెలిపారు విద్యుత్ శాఖ పేర్కొన్న సూచనలను పాటించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ఆనందకరంగా జరుపుకోవాలని ప్రజలకు తెలిపారు. గణేష్ మండపాల వద్ద అధికారిక కనెక్షన్లు: మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం అధికారిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలి. అనధికారిక కనెక్షన్లు లేదా విద్యుత్ దొంగతనం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం, లైసెన్స్ ఉన్న ఎలక్ట్రీషియన్లు: విద్యుత్ పనులు లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషియన్లు లేదా నిపుణుల ద్వారా మాత్రమే చేయించాలి,అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ 1912 కి అత్యవసర సమయాల్లో సంప్రదించాలి అని ఎస్ ఈ ప్రసాద్ తెలిపారు

## శ్రీ నూకంబిక అమ్మవారికి వెండి వస్తువులు బహుకరణ



**మునగపాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ నూకంబిక అమ్మవారి కి శుక్రవారం మొల్లేటి సుబ్రహ్మణ్యం, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు మొల్లేడు గణేష్ లక్ష్మి అమ్మవారికి వెండి వస్తువులు బహుకరించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఉపసర్పంచ్ మందా రాము, మొల్లేటి శ్రీను, శరగడం గణేష్, కాంద్రేగుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం

### ఏపీవో చిన్నారావు



**రావికమతం, ఆగస్టు 29, మేజర్ న్యూస్:** మండలంలో మరుపాక పంచాయతీ దుర్గా నగర్ కాలనీ లో ఉపాధి హామీ పథకం ఏపీఓ చిన్నారావు శుక్రవారం పర్యటించారు. ఈ కాలనీలో డ్రైనేజీ లేక వాడుక నీరు రోడ్లపై నిలిచిపోతున్నానందున ఇక్కడ మ్యాజిక్ డ్రైనేజీ, నిర్మించాలని వీలుకానియెడల వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదేశాలు జారీ చేశారని ఏపీవో తెలిపారు. ఈ మేరకు కాలనీ మొత్తాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నాగులపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ని సందర్శించిన డిఎంహెచ్వో హైమావతి

**మునగపాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నాగులాపల్లి 2 గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం హైమావతి శుక్రవారం సందర్శిం చారు. ప్రజల కు అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించి. గ్రామంలో చేపడుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలందరికీ ఫ్రైడే డ్రై డే గురించి, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలు, దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలగజేయాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న ఒక చిన్నారిని పెన్షన్ వెరిఫికేషన్ కొరకు సందర్శించి పరిశీలించారు. తల్లి తో మాట్లాడి ఆ చిన్నారి అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలు లో కూడా శత శాతం లక్ష్యాలను సాధించవలెనని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ విమలగిరి, డాక్టర్ నాగలక్ష్మి, డా. వినోద్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు సిహెచ్ఓ దేవకాంత మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## “బాబు షూరిటీ అంటే మోసం గ్యారెంటీ

### చీమలపల్లి, ఆవరాజాం, ఇరువాడ గ్రామాల్లో పర్యటించిన కరణం ధర్మశ్రీ”



**అచ్చుతాపురం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని అచ్చుతాపురం మండల చీమాలపల్లి, ఆవరాజాం, ఇరువాడ గ్రామాల్లో శుక్రవారం “బాబు షూరిటీ%-%మోసం గ్యారెంటీ” కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ముఖ్య అతిథిగా వైసీపీ ఇంచార్జ్ గౌ. కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ప్రజలకు మోసమేనని ధర్మశ్రీ విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల నుండి తొలగిస్తోందని, రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. సరఫరా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమావేశాల్లో సర్పంచ్ సియ్యాద్రి బుజ్జి, మాజీ సర్పంచ్ బైరాగినాయుడు.ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు, మండల ఎంపీపీ కోనా లచ్చున్నాయుడు, జడ్పీటీసీ లాలం రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు, మజ్జి రమణ, రెడ్డి నర్సింగరావు, బలిరెడ్డి శ్రీను, జాగారప్పు తాతబాబు, మాడెం సూరి అప్పారావు, యాక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఆవరాజాం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇసారపు నాయుడు, మండల ఎంపీపీ వాసుపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ గొర్లె నూకరాజు, పలు గ్రామ సర్పంచ్‌లు హాజరై మద్దతు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయండి



**అచ్చుతాపురం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** 3వచ్చేనెల 8వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పర్యటన విజయవంతం చేయాలని స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమాతలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు జిల్లాన ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు కార్యదర్శి కొరుపోలు చిన్నారావు మండల పార్టీ అధ్యక్షులు కోంద్రపు నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం



**అరకులోయ, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** తమ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆదేశించారు.అరకులోయ మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న శరభగుడలో గల తన నివాస గృహంలో ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారితో శుక్రవారం సమావేశమై పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టకుండా, నామమాత్రంగా పనులు పూర్తిచేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజోపయోగకర పనులపై ఇంజనీరింగ్ సిబ్బంది అశ్రద్ధ కనబరిస్తే రాబోయే రోజుల్లో ఆదివాసులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో ముందస్తు ఆలోచనలతో నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.క్వాలిటీలో రాజీ పడవద్దని, భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు.ప్రధానమైన అరకులోయ,పాడేరు నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతమైన పెదకోడపల్లి పంచాయతీకి చెందిన బోసారి పిల్లిపుట్టు గ్రామ సమీపంలో నూతన వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు.ఈ ప్రాంతంలో వంతెన నిర్మిస్తే వేలాదిమంది గిరిజనులకు రవాణా సదుపాయం కలుగుతుందన్నారు.ఈ మేరకు నూతన వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారి డి.రవికుమార్ ను ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆదేశించారు.

# ఫ్రీ బస్సు పథకం వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోండి




**రణస్థలం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఉచిత బస్సు పథకం వలన ఉపాధి నష్టపోతున్న ఆటో, మ్యాక్సీ డ్రైవర్లకు భృతి ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు డిమాండ్ చేసారు. ఉచిత బస్సు పథకం వలన ఉపాధి నష్టపోతున్న ఆటో, మ్యాక్సీ డ్రైవర్లకు సంవత్సరానికి 25 వేల రూపాయలు భృతి ఇవ్వాలని, సంక్షేమ చట్టం చేయాలని కోరుతూ రణస్థలంలో సిఐటియు, ఎఐటియుసి ఆటో, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు రామతీర్థం జంక్షన్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా చేసి తహశీల్దారుకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఫ్రీ బస్సు సౌకర్యం వలన ఆటో డ్రైవర్లు కిరాయిలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రయాణీకులకు సేవలందిస్తూ, కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్, పెట్రోలు, వాహన విడిభాగాలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో రోజంతా ఆటో, వ్యానులు నడిపినా పూట గడవడమే కష్టంగా ఉన్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలు, వ్యానులు, జీపు డ్రైవర్లుకు ఆదాయం రాక, ప్రైవేటు ఫైనాన్సుకు వాయిదాలు కట్టలేక, కుటుంబ పోషణకు, చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైవర్లకు భారమైన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్, టోల్ ఫీజులు 30 శాతానికి తగ్గించాలి. డీజిల్ పెట్రోల్ వాహన విడి భాగాల ధరలపై వేస్తున్న జీఎస్టీ, వ్యాట్, సెస్ పన్నులు రద్దుచేసి డ్రైవర్ల కుటుంబాలను అదుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే బ్యాడ్జీ కలిగిన డ్రైవర్లకు సంవత్సరానికి 15000/- రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని, పి.ఎఫ్, ఇ. ఎస్.ఐ.తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని అనారోగ్యంతో చనిపోతే 5లక్షలు, ప్రమాదంలో చనిపోతే 10లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 25000 ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కె.శివ, సిఐటియు నాయకులు వెలమల.రమణ, ఎస్.లక్ష్మణరావు, బి.రామకృష్ణ,, బొంతు.లక్ష్మణరావు, చిరంజీవి ఎమ్.రాముడు, జగదీష్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పలాస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయలు పీ. గజేంద్ర రావు,జే.నారాయణ రావు తెలుగు ఉపాధ్యాయులు ఎం.అప్పలరామయ్య,ఆర్. ఇంద్రసేన రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు అధ్యక్షతన జరుగగా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్ర నగర్‌లో 11వ ఏటా వినాయక ఉత్సవాలు



**విశాఖపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఊర్వశి జంక్షన్ దరి రవీంద్రనగర్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమాయ్యాయి. గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు రాధా కృష్ణ శర్మ , వేణు సుబ్రహ్మణ్యం, బేతా భాస్కర రావు, కుమార్ రాజు ,బేతా ఉమా,సత్యనారాయణ శర్మ , జగదీశ్ ,జగన్ మోహన్, నరసింహ మూర్తి,మౌళి,గాయత్రీ,లక్మి, సత్య తదితరులు అధ్యర్యంలో గత 11 సంవత్సరాల నుంచి గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఘనంగా ఏర్పాట్లు చేశారు. గ్రామ, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారికి పూజలు చేశారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలు



**సారవకోట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద తెలుగు భాష దినోత్సవం మరియు తెలుగు భాష ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి జన్మదిన శుభ సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా హెచ్ఎం ఆర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు కీర్తిశేషులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసే పూలమాలలో వేసి ఆయన గురించి స్మరించుకున్నారు తెలుగు భాష ఉపాధ్యాయులకు సన్మానించారు తెలుగు భాష గురించి గొప్పతనం గురించి వివరించారు తెలుగు భాష 1966వ సంవత్సరము నుండి రాష్ట్ర అధికార భాషగా నిర్వహించుకుంటున్నామని వివరించారు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు ఇదే మాదిరిగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సారవకోట జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వి సుశీల్ కుమార్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఫుట్బాల్ పోటీలు..



**నరసన్నపేట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నరసన్నపేట డిగ్రీ కాలేజీ లో ఏర్పాటు చేసిన ఫుడ్బాల్ టోర్నమెంట్ కు నరసన్నపేట పోలీస్ స్టేషన్ 2వ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.బి.శంకరరావు, హెడ్ కాన్స్టేబుల్ దాలినాయుడు టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు గేమ్స్ లో కూడా రాణించాలని, దేవునితో పాటు తల్లి తండ్రులు, గురువులను , పెద్దవాళ్ళు ను, తోటి విద్యార్థులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమములో పోలాకి గార 2 టీమ్స్ నరసన్నపేట సింగుపురం నుండి క్రీడాకారులు పోటీపడుతున్నారు. చీఫ్.కోచ్ కె.నివాసకుమార్ ఆధ్వర్యములో ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవం..




**పోలాకి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేత పిరమిడ్స్ శారీ డ్రిల్ కోలాటం మొదలగు పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దండుపాటి ఎర్రయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏపీ మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి నేషనల్ లెవెల్ లో నెట్ బాల్ సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా పాఠశాల ఆవరణలో సన్మానం నిర్వహించారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు...



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండలం పెద్దపాడు గ్రామం లో గాంధీనగర్ కాలనీ నందు ఈరోజు శుక్రవారం సెక్టర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ లో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఐఇసి ఇంటెన్స్ ఫైడ్ ఆక్టివిటీ నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐసిడిసి ప్రోగ్రాం సూపర్వైజర్ పి.మంగమ్మ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అలాంటి వారిని ప్రేమతో ఆదరించాలని వారిపై చిన్న చూపు వివక్షత చూపరాదని వివరించారు. అదేవిధంగా ఎయిడ్స్ అంటే ఏమిటి, ఏ విధంగా వస్తుంది, ఏ విధంగా రాదు, అనే విషయం తో పాటు మత్తు పదార్థాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 కోసం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శారదాంబ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే చేతులు మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**సారవకోట, ఆగస్టు 29, మేజర్ న్యూస్:** సారవకోట మండలం లో బుడితి జంక్షన్ వద్ద కంచు ఇత్తడి తో తయారుచేసిన వస్తువుల తయారీ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం 10 గంటలకు నూతనంగా నిర్మించబడిన బాలికల వసతి గృహం ప్రారంభోత్సవం 11 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి పాల్గొంటారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అధికారులు పాల్గొంటారు.

# ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోండి ఆటో డ్రైవర్ల నిరసన



**సబ్బవరం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న స్త్రీశక్తి పథకం కారణంగా లక్షలాది మంది ఆటో డ్రైవర్లు వీధిన పడ్డారని సబ్బవరం మండల శ్రీ దుర్గ మాంబ ఆటోయూనియన్ అధ్యక్షులు భోకంవెంకటరమణ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర 15 ఆటో స్టాండ్ ల డ్రైవర్లు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లక్షల రూపాయలు ఫైనాన్స్ తీసుకొని ఆటోలు నడుపుతూ చాలీచాలని డబ్బులతో కుటుంబాలు పోషించుకుంటూ ఇబ్బందులు పడుతున్న సమయంలో కూటమిప్రభుత్వం పెట్టిన స్త్రీ శక్తి పథకం కారణంగా ఆటో డ్రైవర్లకు బేరాలు లేక వాళ్ళు ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా స్పందించి కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంటి రామ సత్యనారాయణ, రేసుపూడి లక్ష్మణరావు, దుంగా నూకరాజు, వెన్నల వెంకునాయుడు,వంకర నూకరాజు, చిత్రాడ శ్రీను,సబ్బవరపు శివ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చాం

**: ఎస్ ఐ..వెంకటేశ్వరరావు**



**చింతపల్లి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో ఒంటరిగా తిరుగుతున్న గుర్తు తెలియని బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరిగిందని స్థానిక ఎస్ ఐ ..వి వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఆయన అందించిన వివరాల ప్రకారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలలో గుర్తుతెలియని బాలుడు సంచరిస్తున్నట్లు స్థానికులు గమనించి సమా చారం ఇవ్వడంతో స్పందించి సిబ్బందితో కలిసి బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి రెండు రోజుల పాటు తమ సంరక్షణలో ఉంచి బాలుడి వివరాలు సేకరించి అతని తల్లిదండ్రులను గుర్తించ డం జరిగిందన్నారు.ఆ బాలు డు మర్రి రోశయ్య (వయసు 8 సంవత్సరాలు)గా, తండ్రి దావీదు, పెన్నేలకోట గ్రామం, కొయ్యూరు మండలానికి చెందినవాడని తెలుసుకొని వారిని పిలిపించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఎస్ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలుడు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరినందుకు సంతోషంగా ఉందని, ఈ విధంగా పిల్లల ను విడిచిపెట్టి తల్లిదండ్రులు కనీసం సమీపంలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వక పోవడం దురదృష్టకరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

# దళిత రైతులు నిరాహార దీక్ష

**38 రోజులుగా దళిత రైతులు నిరాహార దీక్ష చేస్తున్న**

**పట్టించుకోనని నాయకులు, అధికారుల**



**నర్సీపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామ దళిత రైతులు తమ భూములను నాశనం చేస్తున్న క్వారీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట 38 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. శుక్రవారం 38వ రోజు ఆందోళనలో భాగంగా వర్షంలో తడుస్తూ నిరాహార దీక్ష స్థలంలోనే వంట వార్పు చేస్తూ రైతులు తమ నిరసనను తీవ్రతరం చేశారు. ఈ కార్యక్రమంలో జి.కోడూరు గ్రామ రైతు అత్తుమూరి అప్పారావు మాట్లాడుతూ సర్వే నంబర్ 332లో ఉన్న క్వారీ వల్ల మా భూములు నాశనమవుతున్నాయని, దళిత రైతుల భూములను కాపాడాలని, క్వారీని రద్దు చేయాలని పార్టీలకు అతీతంగా,ప్రజాసంఘాల సహకారంతో 38 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నామని స్థానిక నాయకులు గానీ, అధికారులు గానీ ఇప్పటివరకు మా సమస్యను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి,క్వారీ అనుమతులు రద్దు చేసేలా అధికారులకు సిఫార్సు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ ఆందోళనలో జి.కోడూరు గ్రామానికి చెందిన రైతులు దేముడు,అప్పారావు, లోవరాజు,మహిళలు,చిన్నపిల్లలు పాల్గొన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.2.40 లక్షల చెక్కులు అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 2, నాతవరం మండలానికి 1, మాకవరపాలెం మండలానికి 1, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి 2 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "ప్రజలకు సహాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఉపయోగపడుతోంది. గత ఏడాది కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 65 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.48.40 లక్షల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. అనారోగ్యం లేదా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఇది ఉపయోగపడింది. ఇకపై కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నేను కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా గండి రవికుమార్ జన్మదిన వేడుకలు



**సబ్బవరం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో శుక్రవారం నాడు జరిగే పెందుర్తి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా పెందుర్తి నియోజకవర్గంలోని సర్పంచ్ లు , ఎంపీటీసీలు , మాజీ సర్పంచ్లు , మాజీ ఎంపీటీసీలు , మండల పార్టీ అధ్యక్షులు , వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం మొదలుకొని గండి రవికుమార్ జన్మదిన వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఉదయం 07:00 గంటలకు సబ్బవరం మండలం గౌటివాడ గ్రామంలో జనరేషన్ యువ అనాథ ఆశ్రమం నందు అల్పాహారం మరియు గిఫ్ట్ బహుకరణ కార్యక్రమం. ఉదయం 09:00 గంటలకు సబ్బవరం మండలం కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ సి.హెచ్.సి నందు పేషెంట్స్ కు పాలు రొట్టెలు పళ్ళు వితరణ కార్యక్రమం. ఉదయం 10:00 గంటలకు పెందుర్తి మండలం సరిపల్లి గ్రామం దరి శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం ,ఉదయం 11:00 గంటలకు పెందుర్తి మండలం కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ నందు పేషెంట్స్ కు పాలు రొట్టెలు పళ్ళు వితరణ కార్యక్రమం. మధ్యాహ్నం 12:00 గంటలకు పెందుర్తి మండలం రైల్వేస్టేషన్ దరి లొయోల అనాథ వృద్ధ ఆశ్రమం నందు మధ్యాహ్నం భోజనం కార్యక్రమం నిర్వహించారు పైన తెలిపన కార్యక్రమాలలో పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు , కుటుంబసభ్యులు , గండి రవికుమార్ యువసైన్యం సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమాలలో మండలపార్టీ అధ్యక్షులు కర్రి బాబు , యడ్ల నాయుడు , సర్పంచ్లు ధిడ్డం ప్రసాద్ , వడ్డాది అప్పలరాజు , బలిరెడ్డి కనకరాజు , బోనునాయుడు , బండారు శ్రీను , నేబర్తి శ్రీనివాసరావు , ఎంపీటీసీలు గొర్లి కనకరాజు , గవర రాజు , వైస్సార్సీపీ నాయకులు బుదిరెడ్ల రామకృష్ణ , కోన సంజీవరావు , ధనిమిరెడ్డి శ్రీనివాసరావు , గొరపల్లి సాంబ , రామారావు , కుమార్ , ప్రసాద్ , సూరిబాబు ,మహాలక్ష్మినాయుడు , ఎంపీ రాజు, బాలాజీ , బోలెం రాజు , రామచంద్రరరావు , సిరపరపు వాసు , గండి రవికుమార్ యువసైన్యం పాల్గొన్నారు.

## తేనె కన్నా తీయనిది తెలుగు భాష



**పోలాకి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** తేనే కన్నా తీయనైన అమ్మ భాష తెలుగును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంధ్బంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యర్శి బాడాన రాజు మాట్లాడుతూ ఉపాధి కోసం పరాయి భాషలు నేర్చినప్పటికీ తల్లి లాంటి మాతృభాషను మర్చిపోకూడదని అన్నారు. తెలుగు రాష్ట్రం లో తెలుగు మీడియం పాఠశాల లేకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం స్పందించి ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరమాలలోని "అ" ఆకృతిలో మానవహారంగా ఏర్పడి తెలుగు భాష పై గల మమకారం చాటుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తెలుగు భాష గొప్పతనం మీద నిర్వహించిన వ్యాచరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాలలో విశిష్ట సేవలందిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు మూల వేణుగోపాల రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీ హరి రావు ,శాంతి ,హేమలత, జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు ,కళావతి, సూర్య కుమారి, రమాదేవి పాల్గొన్నారు.

## కొత్తమ్మ తల్లి ఉత్సవాలను విజయవంతం చేద్దాం



**కోటబొమ్మాళి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలో కొలువై ఉన్న కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు వచ్చే నెల 23 నుంచి 25వ తేదీవరకు జరగనున్న నేపథ్యంలో ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఆలయకమిటి చైర్మన్ కోరాడ గోవిందరావు అన్నారు. ఆయన శుక్రవారం స్తానిక విలేకర్లుతో మాట్లాడుతూ గతంలో కొత్తమ్మతల్లికి మా నాన్న దివంగత కోరాడ మత్యుంజయ అమ్మవారికి సేవలు అందించారని, మళ్ళీ ఇప్పుడు నాకు ఈ బాద్యతలు అప్పజెప్పడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట టిడిపి కార్యదర్శి బోయిన గోవిందరాజులకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు..



**నరసన్నపేట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా అనేక రకరకాల పిరమిడ్లను పిడి జ్యోతి రాణి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు లఘునాటికలు పద్యాలు చందస్సు మొదలగునవి చార్ట్ లో మోడల్ ద్వారా వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వకులారత్నమాల, పిడి శ్రీమతి జ్యోతి రాణిని తెలుగు మేడం శ్రీమతి కె సుభాషిణి, లను దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిడుగు సేవలు అమోఘం..

### - శ్రీ జ్ఞాన జ్యోతిలో తెలుగు భాషా దినోత్సవం..



**నరసన్నపేట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులకు అలాగే పిఈటి ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు సన్మానించారు. తెలుగు భాషకి సంబంధించినటువంటి కవులు మరియు కవియిత్రులు యొక్క వేషధారణ పిల్లలు అలరించారు. ఈ తెలుగు భాష సందర్భంగా తెలుగు బోధించినటువంటి ఉపాధ్యాయులు తెలుగు భాషకు గిడుగు వెంకట రామ్మూర్తి చేసినటువంటి కృషిని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు అలాగే తెలుగు భాషను ఉద్దేశించి మేనేజ్మెంట్ సభ్యులు కూడా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు, ప్రిన్సిపాల్ వెలమల భాస్కర్ రావు కరస్పాండెంట్ బోర రామారావు, కోఆర్డినేటర్ తర్ర సత్యనారాయణ, డైరెక్టర్ పాగోటి లక్ష్మీ అలాగే మిగిలిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..



**పోలాకి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గుప్పెడుపేట గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన, మూడవరోజు విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భారీ అన్నదానం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ఏకరూప దుస్తులతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు నా కట్టుకున్నారు. సంఘటితంగా గ్రామస్తులంతా ఏక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఐకమత్యను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందు పల్లి దండాసి, ఇతర పెద్దలు యువత పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ



**ఆమదాలవలస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** రేషన్ కార్డుదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు టిడిపి నాయకులు యండ రామారావు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో సరుబుజ్జిలి గ్రామంలో లబ్ధిదారులకు శుక్రవారం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. స్మార్ట్ కార్డులతో కార్డుదారుల వివరాలతో పాటు వారికి అందించే సరుకుల వివరాలను సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. రేషన్ సరుకులను సక్రమంగా అందజేసేందుకు కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృభాష తోనే విద్యాభివృద్ధి...

### విజ్ఞాన విద్యానికేతన్‌లో తెలుగు భాషా దినోత్సవం..



**నరసన్నపేట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు బోధించే ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసి సత్కరించారు. ప్రతి విద్యార్థి తెలుగు భాష పై అభిమానం పెంచుకొని, భాషను నేర్చుకోవాలని, మాతృభాష అవగాహనతో అన్ని భాషలు అనర్గళంగా అభ్యసించవచ్చునని, మాతృభాషతోనే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులు విద్యార్థులుకు సూచించారు. తెలుగు భాషకు గిడుగు అందించిన సేవలను, హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు కె. రామకృష్ణ, బి. నారాయణరావు,ఐ. రవికుమార్, పి. సత్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలి..

### - వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు..



**నరసన్నపేట, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట కళాశాల మైదానంలోని క్రికెట్ సబ్ సెంటర్ వద్ద క్రీడా దినోత్సవం సందర్భంగా వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడా స్ఫూర్తి చాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చిట్టిబాబు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారుల నైపుణ్యాలను గుర్తించి చేయూతనందించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులలో ప్రతిభ కలిగిన వారిని వివిధ శిక్షణా మాధ్యమాల ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుకునేందుకు అవకాశం కల్పించాలని, క్రీడలకు చదువుకు సమ ప్రాధాన్యత నివ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని కలలుగన్న వికసిత్ భారత్ లో భాగంగా క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. భారతదేశంలో నిర్వహించాలనుకుంటున్న ఒలంపిక్స్ నాటికి క్రీడాకారులను ప్రత్యేక శిక్షకుల ద్వారా తర్ఫీదు అందించాలన్నారు ఒలంపిక్స్ క్రీడలకు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు అవకాశం కల్పించాలని, ఆయన సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అత్యధిక నిధులు కేటాయించి, స్టేడియంలు, క్రీడా మైదానాలు నిర్మించడం, పీఎం శ్రీ పాఠశాలలో అధిక నిధులు కేటాయించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాల స్థాయి నుండి క్రీడాకారులను తయారు చేయాలన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులకు భృతి అందించాలని, భారతదేశంలో యువతలో అధికమైన నైపుణ్యాల్ని ప్రభుత్వాలు వినియోగించి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని అన్నారు. వై.యం.సి.ఏ ఆధ్వర్యంలో శిక్షణ పొంది వివిధ స్థాయిల్లో క్రీడాకారులు ఉన్నవారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. హాకీ ఆసియా కప్ లో చైనాపై ఇండియా గెలవడం ఆనందించదగ్గ విషయమని, భారతీయ హాకీ జట్టు అభినందనలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాకారుల అభ్యున్నతికి తమ వంతు సహాయాన్ని అందించాలని వైఎంసిఏ సెక్రెటరీ గొద్దు చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులు అందరికీ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కోచ్ శ్రీనివాస్, తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి రావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కింజరాపు రామారావు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు..

# అంకిత భావంతో పని చేస్తే వచ్చే కిక్కే వేరబ్బా...!

## - అంబేడ్కర్ భవన్ లో గారా సత్య నారాయణ

## - 39 ఏళ్ళ సర్వీసుకు ఘన సన్మానం చేసిన ప్రజా సంఘాలు



**విశాఖపట్నం, ఆగష్టు 29, మేజర్‌న్యూస్:** విధుల్లో అంకిత భావంతో పని చేస్తే గుర్తింపు అంతకు రెట్టింపు స్థాయిలో వస్తుందని కే జి హెచ్ రిటైర్డ్ పరిపాలన అధికారి గారా సత్య నారాయణ అన్నారు. కే జి హెచ్ పరిపాలన అధికారిగా ఇటీవల రిటైర్డ్ అయిన సత్య నారాయణ ను శుక్రవారం రామాటాకీస్ రోడ్డు లోని అంబేద్కర్ భవన్ లో 15 ప్రజా సంఘాలు సంయుక్తంగా ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా సన్మానం అనంతరం ఆయన మాటాడుతూ నగరంలోని దాదాపు అన్ని సంఘాలు భారీ స్థాయిలో తనను సన్మానించడం ఆనందంగా ఉందని, అయితే తనపై మరింత ఆశలు పెట్టుకున్న జాతి కోసం నిరంతరం పని చేయాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు చెప్పారు. తన అవసరం ఉన్న చోట తప్పకుండ సేవాలాందిస్తానని హామీ యిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ లో చదువుకుంటూ జడ్జి, డి ఎస్పీ, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయినా పలువురు అభ్యర్థులను అభినందించారు. జే వీ ప్రభాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఐ ఆర్ ఎస్ అధికారి జంగాలయ్య, కే జి హెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ జి అర్జున, ఏ యూ మాజీ ప్రొఫెసర్ అర్జునరావ్, మాజీ చీఫ్ ఇంజనీర్ రాజా రావు, ఎయిమ్స్ అండ్ యార్క్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ రాజు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, జై భీమ్ కల్చరల్ అసోసియేషన్, భీమ్ సేన వార్, నేస్తం ఫౌండేషన్, డి హెచ్ పి ఎస్, కే వి పి ఎస్, రాజ గృహ విద్యాలయం, తదితర సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సత్య నారాయణ 39ఏళ్ళ సుదీర్ఘ సేవలను కొనియాడారు..



## త్రాగునీటి ట్యాంకులోకి దిగి
# శుభ్రం చేయించిన ఎండిఓ



**రావికమతం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడ రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ లోకి శుక్రవారం ఎండిఓ సీతారామస్వామి దిగి శుభ్రం చేయించారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా ప్రతిరోజు త్రాగునీటినీ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేయాలని అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామని ఎండిఓ తెలిపారు. తన ఆదేశాలు ఏ మేరకు అమలు జరుగుతున్నాయో అన్ని పంచాయతీలు పర్యటించి తనిఖీ చేస్తున్నామని ఆయన చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# సాహితీని సన్మానించిన విజ్ఞాన్ యూనివర్సిటీ




**రావికమతం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన కలగర్ల సాహితీని దువ్వాడ విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది శుక్రవారం సన్మానించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆమెను యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. చిన్నతనం నుంచి చదువుతోపాటు సాహితీ క్రీడలలో కూడ ఉత్తమ ప్రతిభ కనపరుస్తూ వస్తుంది. దీనిలో భాగంగా నీటిలో తేలియాడుతూ యోగాసనాలు వేయడం లో ఆమె దిట్ట. ఈ విభాగంలో ఆమె పలు అవార్డులు సాధించుకుంది. రేవుపోలవరం సముద్రతీరం లో ప్రమాదవశాత్తు సముద్రంలో కొట్టుకుపోతున్న చిన్నారులను సాహితి రక్షించింది. దీనికి ఆమె రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు కూడా తీసుకుంది. ప్రస్తుతం విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థిని సాహితీ సాధించిన ప్రగతిని తెలుసుకున్న సిబ్బంది సన్మానించారు.

## సెప్టెంబర్ 13న జరిగే
# నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియం చేసుకోండి
## సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్



**నర్సీపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వచ్చేనెల సెప్టెంబర్ 13న నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా నర్సీపట్నం కోర్టు హాలు నందు సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్ పోలీస్ అధికారులతో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కేసులు ఉన్నవారు తో మాట్లాడి రాజీ చేసే విధంగా ప్రయత్నాలు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలు కాలంలో పోక్సో చట్టం కేసులు ఎన్ని నమోదయ్యాయని వాటి వివరాలు. బాల్యవివాహాలు జరగకుండా తీసుకున్న చర్యలు. గత ఆరు నెలల కాలంలో నమోదు చేసిన కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయము ధనము వృధా చేసుకోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు .రేవతమ్మ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యలపై 3 పంచాయతీల్లో సదస్సులు



**రావికమతం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో 3 పంచాయతీలలో విద్యుత్ సరఫరా సమస్యలపై ఈనెల 30 శనివారం సదస్సులు నిర్వహిస్తున్నామని మండల విద్యుత్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. మేడివాడ, పి. పొన్నవోలు, రావికమతం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగదారులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దీనిలో విద్యుత్ వినియోగదారులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశానికి మాడుగుల సబ్ డివిజన్ ఏడి సురేష్ హాజరుకానున్నరని ఆయన చెప్పారు. , ప్రమాదకర విద్యుత్ లైన్లు, ఇంటి పైకప్పు నుంచి తాకుతున్న విద్యుత్ తీగలు, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఫిర్యాదులు, సలహాలు సూచనలు ఈ సమావేశ అజెండాని ఆయన తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు మేడివాడ, 11 గంటలకు పొన్నవోలు, 12 గంటలకు రావికమతం పంచాయతీలలో సమావేశం ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. వీటిలో వినియోగదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైతులకు ఎరువులు పంపిణీ చేసిన
# పిఎసియస్ చైర్మన్ బుజ్జి



**నక్కపల్లి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పనులు చేపడుతున్న రైతులందరికీ సకాలంలో ఎరువులు అందజేస్తున్నామని నక్కపల్లి పిఎసియస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. శుక్రవారం ఉదయం ఉపమాక గ్రామం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ.. రైతులకు అండగా సొసైటీ ఉంటుందన్నారు. రైతులకు అవసరం మేరకు యూరియా అందజేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపమాక ఆలయ మాజీ చైర్మన్ కొండబాబు, సర్పంచ్ వీరబాబు, జగదీశ్వరరావు ,డైరెక్టర్కొండబాబు, పంచాయితీ కార్యదర్శి జయ ప్రకాశ్ పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్స్ జాబితా సమర్పణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష అధ్యక్షతన, నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మరియు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితా సమర్పణపై సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎస్. గణపతి రావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె. శ్రీనివాసరావు, జానికి అర్బన్ , అలాగే రాజకీయ పార్టీ ప్రతినిధులు మాదారపు వెంకటేష్ (టి డి పీ), ఆర్. శంకరరావు (వైఎస్ఆర్సిపి), ఆర్. పురుషోత్తం (బిజెపి), సి.చ. భాస్కర్ రావు (జనసేన), సి. బాషా (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల రాజీ సులువు




**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వివాదాలకు సంబంధించిన, కేసులను ఎక్కువ కాలం కొనసాగనీయకుండా మధ్యవర్తిత్వం ద్వారా సులభంగా రాజీ చేసుకోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఎక్కువ కేసులు కోర్టులలో కాకుండా మధ్యవర్తిత్వం ద్వారానే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మధ్యవర్తిత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిస్కారమే నా ద్యేయం

## ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం.. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిస్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కరసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిస్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్ కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిస్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిస్కారమే నా ద్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# విమాన తయారీరంగంలో భారత్ అగ్రగామిగా నిలవాలి

## : మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**విశాఖపట్నం ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని నోవాటెల్ హొటల్ లో శుక్రవారం జరిగిన రెండవ అంతర్జాతీయ ఏరో స్పేస్ మాన్యుఫాక్చరింగ్ కాన్ఫరెన్స్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఈ కార్యక్రమం జరపడం ఆనందంగా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. అందరినీ భాగస్వామ్యం చేసి ఘనంగా ఈ కార్యక్రమం జరిపిందని, ఇండియాలో మాన్యుఫాక్చరింగ్ ఉన్నత బెంచ్ మార్క్ అందుకుందని స్పష్టం చేశారు. ప్రపంచానికి తక్కువ ఖర్చుతో అధునాతన సాంకేతికతను ఎలా సంపాదించకోవచ్చో ఇండియా చూపించిందని అన్న రామ్మోహన్ నాయుడు..గ్లోబల్ స్టాండర్స్ తో తక్కువ ఖర్చుతో ఏరో స్పేస్ సెక్టార్ లో అనేక మైలురాళ్ళు సాధించామని తెలిపారు. సివిల్ ఏవియేషన్ మాన్యుఫాక్చరింగ్ పై పెట్టుబడిదారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందనీ, వచ్చే అయిదేళ్లలో ఏభై ఎయిర్పోర్ట్స్, వచ్చే 25 ఏళ్లలో 200 ఎయిర్పోర్ట్స్ విజన్ తో తాము ముందుకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు. ప్రపంచంలో 60% ఏరో స్పేస్ మాన్యుఫాక్చరింగ్ ఆర్డర్స్ ఆసియా నుండి వస్తున్నాయన్న విషయాన్ని గుర్తెరగాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విజన్ తో సివిల్ ఏవియేషన్ నెట్వర్క్ లో గ్రోత్ సాధిస్తున్నామని, ఏరో స్పేస్ లో డిజైన్, బిల్డ్, మెంటెన్ చేసే అన్ని సదుపాయాలు మనవద్ద ఉన్నాయనీ తెలిపారు. ఇంకోవైపు మహిళలు పైలట్లుగా ప్రపంచంలో సగటు ఐదు శాతం మాత్రమే ఉంటే.. మన దేశంలో 25 శాతం ఉందని తెలిపారు.. దీన్ని ఇంకా వృద్ధి చెయ్యాల్సిన అవసరం ఉందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సంవత్సరానికి 9% వృద్ధి తో మన రాష్ట్రంలో దేశంలో MRO (manufacturing , repair , Operations) సెక్టార్ ఉందని, వేల కోట్ల రూపాయలతో ఎమ్మార్వో నెట్వర్క్ ను కంపెనీస్ విస్తరిస్తున్నాయని స్పష్టం చేశారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్ర ప్రదేశ్ కూడా మాన్యుఫాక్చరింగ్ రంగంలో ముందు వరుసలో దూసుకుపోతోందనీ, అందుకు తాను కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నా అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. మనం ఏరో స్పేస్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో కన్స్యూమర్ కాకూడదు.. ప్రొడ్యూసర్ కావాలి అని పిలుపునిచ్చిన రామ్మోహన్ నాయుడు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్టు విలువైన భాగస్వామ్యం కేంద్రం, రాష్ట్రంలో నడుస్తోందని అన్నారు. 45 ఏళ్ల అనుభవం బాబుగారిది, అభివృద్ధి విషయంలో లోతైన దూర దృష్టి ప్రధాని మోదీ గారిది అని తెలిపారు. ఏపీలో ఏరోస్పేస్ రంగం విస్తరణకు ముఖ్యమంత్రి రెక్కలు అందించారని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అందరి సహకారంతో గ్లోబల్ ఏవియేషన్ మార్కెట్ లో 900 బిలియన్ డాలర్స్ మార్కెట్ ను ఇండియా సంపాదించుకుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సమావేశం అనంతరం వివిధ తయారీ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తిలకించారు. వినూత్న ఆవిష్కరణల గురించి వారిని అడిగి తెలుసుకుని తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు నివారణకు సహకరించండి

## ఇపిడిసిఎల్ ఎస్ ఇ కృష్ణ మూర్తి



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు నివారణ కు అందరు సహకరించాలని ఇపిడిసిఎల్ ఎస్ ఇ నాగిరెడ్డి కృష్ణ మూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాలు, వ్యవసాయ పనులు, గృహ మరియు వాణిజ్య రంగాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ భద్రతా సూచనలు జారీ చేసిందని, వాటిని అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వినాయక మండపాల వద్ద అధికారిక తాత్కాలిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలని, ప్రమాణాల వైర్లు, సరైన ఎర్తింగ్, బాక్స్, RCCB/ELCB తప్పనిసరిగా వాడాలని సూచించారు. లైట్లు ఉపయోగించాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని, షార్ట్ సర్క్యూట్ గమనించిన వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ రైతులు పంపు సెట్లు ఎర్తింగ్ చేయాలని, వాడాలని, తెగిన వైర్లకు దూరంగా ఉండి వెంటనే 1912 హెల్ప్‌లైన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ ఫెన్సింగ్ వాడరాదని, విద్యుత్ షాక్ బాధితుడిని ఎండు కర్రలతో వేరుచేసి సురక్షితంగా సహాయం అందించాలని పేర్కొన్నారు. గృహ వినియోగదారులు ప్రమాణాల పరికరాలు మాత్రమే వాడాలని, స్విచ్ బోర్డులు పిల్లలకు అందకుండా అమర్చాలని, రెండు ఎర్తింగ్ ఎలక్ట్రోడ్లు తప్పనిసరిగా అమర్చాలని తెలిపారు. వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు ప్యానెల్ బోర్డులు రబ్బరు మ్యాట్స్‌తో అమర్చాలని, ట్రాన్స్‌ఫార్మర్ యార్డులకు ఫెన్సింగ్ చేసి తాళం వేయాలని మోటార్లకు రెండు ఎర్తింగ్ కనెక్షన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. విద్యుత్ సిబ్బంది షిఫ్ట్ డ్యూటీని 8 గంటలకు మించకుండా చేయాలని, పనుల సమయంలో హెల్మెట్లు, గ్లవ్స్, గమ్‌బూట్లు ధరించాలని, పనిస్థలంలో డబుల్ ఎర్తింగ్ విధిగా చేయాలని, సేఫ్టీ టూల్స్, మొబైల్ ఎర్త్ రాడ్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు పై సూచనలు కచ్చితంగా పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించి సురక్షిత వాతావరణంలో ఉత్సవాలు, వ్యవసాయ పనులు, గృహ మరియు పారిశ్రామిక కార్యకలాపాలు కొనసాగించవచ్చని విద్యుత్ శాఖ ఎస్ ఇ నాగిరెడ్డి కృష్ణ మూర్తి వివరించారు.

# తెలుగు భాషను పరిరక్షించుకుందాం

- వ్యవహారిక భాషా ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు
- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యు వి గిరి

**చింతపల్లి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వ్యవహారిక భాష ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని, ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం తెలుగువారి అదృష్టం అని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఉగ్రంగి వెంకటగిరి అన్నారు. తెలుగు భాష మరియు జాతీ య క్రీడా దినోత్సవాలను పుర స్కరించుకొని చౌడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మహిళలు తెలుగు భాషా దినోత్సవం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన ఆ పాఠశాల లో విధులు నిర్వ ర్తిస్తున్న తెలుగు, వ్యాయామ ఉపాధ్యాయులైన బేరిబేడి సన్యాసిరావు, బోండా శివ కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన మాతృ భాష అయిన తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రస్తుతం భాషలో జరుగుచున్న మార్పు లు గూర్చి వివరిం చారు. దానితో పాటు క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారు డ్యాన్ని కాపాడుకోవడానికి అత్యంత అవసరమని, నేటి ఒత్తిడి జీవితంలో క్రీడలు అత్యంత ప్రాధాన్యత సంత రించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నమ్మి సూర్యనారాయణ, పి.ఎస్ హెచ్ ఎం.తిలక్, ఏపీ సీపీఎస్ ప్రధాన కార్యదర్శి వెంకట రమ ణ, గ్రామ పెద్దలు, పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ హిమజ, మహిళా సంఘం నాయకు రాలు వరలక్ష్మి, పద్మ కుమారి, వసంత కుమారి, రమాకుమారి లలిత తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డపాడు రహదారి ఆక్రమణపై ఫిర్యాదు



**జలుమూరు, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలోని బొడ్డపాడు గ్రామములో నడకదారి భూమిని కొందరు ఆక్రమునకు గురి చేసినట్లు గ్రామస్తులు తహసిల్దార్ జే రామారావుకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తహసిల్దారు, మండల సర్వేరు, ఆర్ ఐ కిరణ్, సిబ్బందితో విచారణ చేపట్టారు. ఈ విచారణ గ్రామస్తుల సమక్షంలో సర్వే చేసినారు. నడదారి ఆక్రమించిన వారు స్వతహాగా విరమించుకోవాలని తెలిపారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకోబడినని అన్నారు.

## తొగరాం డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం




**ఆమదాలవలస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యనారాయణరావు, విశిష్ట అతిథి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యు వి ఎన్ వర్మ పాల్గొని మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు మాతృ భాష బలీయమైన పాత్ర పోషిస్తుందని ముఖ్యంగా తెలుగు భాష ప్రపంచ భాష లలో కల్లా అద్వితీయమైనదని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యసం చేసిన ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల శ్రీకాకుళం చెందిన డాక్టర్ సనపల ఢిల్లీశ్వరరావు వ్యవహారిక భాష పితామహుడు అయిన గిడుగు రామ్మూర్తి పంతులు పుట్టినరోజును అధికార భాష అయిన తెలుగు భాషా దినోత్సవంగా గుర్తించి జరుపుకోవటం చాలా గొప్ప విశిష్టత అని, ఆయన ఈ జిల్లాకు చెందిన వారిగా మరింత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాషలలో తేటతెల్లని తెలుగు అత్యంత ప్రాధాన్యత, ప్రాచుర్యం పొందింది అని తెలిపారు. ఈ కార్య %శ్రీ%క్రమ నిర్వాహకులు వావిలపల్లి అచ్యుతరావు మాట్లాడుతూ తెలుగు భాష, చరిత్ర, వైభవం గురించి విశదీకరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామారావు మాట్లాడుతూ భాష ద్వారా ప్రపంచాన్నే ఆకర్షించే శక్తి తెలుగు భాష ద్వారా రుజువు అయిందని తెలిపారు. మాతృభాష బాంధవ్యాలను బలీయం చేస్తుందని, పాచ్యత్య భాషా మరియు ఉద్యోగం నైపుణ్యాలు మాతృభాష ద్వారానే నెరవేరుతాయని ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ డి పైడితల్లి పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి శ్రీనివాస్ రావు, ఆర్ చంద్రశేఖర్, టి సీతారాం, హారిక, టి.శ్రీనివాస్ రావు , పి శ్రీనివాసరావు, వై రమణమూర్తి, రవిబాబు, ఆర్ చంద్రశేఖర్ , తదితర అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంద, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో దీపారాధన



**ఆమదాలవలస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుతి నవ యువజన కమిటీ ఆధ్వర్యంలో మహిళలంతా కలిసి ఓం, స్వస్తిక్, శివలింగం ఆకారాల్లో దీపారాధన చేశారు. వేద పండితులు బంకుపల్లి గోపాల శర్మ ఆధ్వర్యంలో వినాయకునికి విశేష పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయోధ్య రాముని రూపంలో ఉన్న వినాయక విగ్రహానికి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ మూడవ తేదీన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.

# కౌన్సిలర్‌లకు విలువలేని సమావేశాలకు ఆహ్వానం ఎందుకు..?

### వైకాపా కౌన్సిలర్ లు పోడియం ఎదుట బైఠాయించి నిరసన

### నిభందనలు మేరకే సమావేశాలు: చైర్మన్,కమీషనర్ వివరణ



**పలాస, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** కౌన్సిలర్లకు విలువ లేకుండా సమావేశాలకు ఆహ్వానించడం ఎందుకని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు చెందిన కౌన్సిలర్లు పోడియం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షత శుక్రవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.వైకాపా సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు.అనంతరం సమావేశం కొనసాగించడంతో కోరం లేకండా చైర్మన్, కమీషనర్,ఆరుగురు టిడిపి కౌన్సిలర్లుతో సమావేశం నిర్వహించారని ఆరోపిస్తూ సమావేశ మందిరం ఎదుట వైకాపా సభ్యులు బైఠాయించగా దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు, కమీషనర్ ఎన్.రామారావు సమావేశం నిబంధనలు మేరకు నిర్వహించడం జరిగిందని సభ్యులకు వివరణ ఇచ్చారు. సమావేశం ప్రారంభంలోనే వైకాపాకు చెందిన కౌన్సిలర్లు దుర్గాశంకర్ పండా,పిచ్చక అజయ్, పి.ప్రసాద్,బెల్లాల శ్రీనివాసరావు గత సమావేశంలో తాము ఇచ్చిన డీసెంట్ పై అనంతరం జరిగిన పరిణామాలపై తమకు ఇంత వరకు సమాచారం ఇవ్వలేదని, దీనిపై ఏ విదమైన చర్యలు తీసుకున్నారు,ఏమిటనే విషయం సభ్యులకు ఈ సమావేశం వరకు సమాచారం ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ డీసెంట్లో మూడు రోజుల్లో తమకు సమాచారం ఇవ్వాలని కొరితే నోటీస్ బోర్డులో పెట్టేవారమని, దీనిని మినిట్ బుక్లో రాసి, కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు.దీనిపై వైకాపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తు గత నమావేశం డీసెంట్ కు సమాధానం లేకపోతే సమావేశాలకు రావడం ఎందుకని సమావేశం నుంచి వాకౌట్ చేశారు.అనంతరం ఆరుగురు టిడిపి సభ్యులు తో సమావేశం కొనసాగించగా,దీనిని నిరసిస్తూ వైకాపా సభ్యులు సమావేశ మందరం ఎదట బైఠాయించి నిరసన తెలియజేస్తూ కోరం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని కమీషనర్ ఎన్.రామారావుకు నిలదీశారు.దీనిపై కమీషనర్ సమాధానం చెబుతూ కోరంకు 11 మంది సభ్యులు అవసరమని మినిట్ బుక్లో 11 మంది సభ్యులు సంతకాలు చేయడంతో కోరం సరిపోవడంతో నిబంధనలు చైర్మన్ అనుమతితో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.అంతకు ముందు కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ మాట్లాడుతూ శనీశ్వరుడు ఆలయం రహదారి నిర్మాణంలో మార్కెట్ యార్డు స్థలంలో రహదారి, కాలువ నిర్మాణం చేపట్టారని,అదే ప్రాంతంలో ఓ వ్యక్తి మున్సిపాలిటీ రహదారి,కాలువ స్థలం ఆక్రమించి తమకు అనుకూలంగా నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణంపై గత మూడు నెలల క్రితమే సభ్యులు ఆమోదం తీసుకోవడం,శంకుస్థాపన చేయడం,టెండర్ ప్రోసెసింగ్ కావడం నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ మూడు నెలలలో జరిగిన సమావేశాలలో దీనిపై సభ్యులు ప్రశ్నించకుండా ఇప్పుడు ఎందుకు ప్రశ్నిస్తున్నారు అని,ఇటీవల ప్రతీ సమావేశంలో ఈ విషయం లేవనెత్తి సమావేశాలకు వైకాపా సభ్యులు వాకౌట్ చేస్తూ అభివృద్ధికి అడ్డుకుంటున్నారని, అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారులు కు ఇతర రాష్ట్రాల వారి పేర్లుతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్, కమీషనర్ మాట్లాడుతూ గతంలోనే బుల్లు ప్రధాన్ ఫిర్యాదులు పట్టించుకోవద్దని,ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని నేడు ఆయన కుటుంబీకులు ఇతర రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు చేస్తున్నారని దీనిపై ఎమ్మెల్యే గౌతు శీరిష కూడా ఈ ఫిర్యాదులు పట్టించుకోవద్దని ఉన్నతాధికారులకు లేఖ రాశారని తెలిపారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, తంగుడు ఆశాలత, జోగ త్రివేణి, శర్వాణ గీత, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టిలో స్మార్ట్ కార్డులు పంపిణీ



**మెలియాపుట్టి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. వారు మాట్లాడుతూ ... రేషన్ షాపులలో అవినీతిని అరికట్టేందుకు ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయి అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనపాన రాజశేఖర్ రెడ్డి, బసవ భాస్కర రెడ్డి, బసవ పరమేశ్వర రెడ్డి, రేఖాన వాసు, దుక్క శంకర రెడ్డి, దుక్క జోగారావు,గాలి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డాగ్తో ఆకస్మిక తనిఖీలు



**మెలియాపుట్టి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మెలియా పుట్టి, చాపర, జాడుపల్లి గ్రామాలలో శుక్రవారం పోలీస్ డాగ్తో పోలీసులు పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ పి .రమేష్ బాబు ఆధ్వర్యంలో కిరాణా, పాన్ షాపుల్లో తనిఖీలు చేశారు. నిషేధిత వస్తువుల ఆచూకీ లభ్యతకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా విఘ్నేశ్వరుడు కుంకుమ పూజలు



**టెక్కలి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ 7 వీధిలో గణపతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడు కు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక చవితి సమయంలో లేదా ఇతర శుభకార్యాలలో గణపతిని కుంకుమతో పూజించి, కోరిన వస్తువులు సమర్పించి పండగలను ఘనంగా జరుపుకోవాలని, ఈ పూజల ద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ గణపతికి కోరుతూ ఈ కుంకుమ పూజలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, కమిటీ సభ్యులు శ్యాంసుందర్, గోపాల్ రావు, గణపతి, స్థానిక వీధి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంధ్రుజోలలో ఘనంగా గణపతి ఉత్సవాలు.



**కొత్తూరు, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒంధ్రుజోల పంచాయితీ లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు హనుమాన్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాధునికి నిత్యం వేద మంత్రోత్సవాలతో పూజలు నిర్వహిస్తున్నారు.వేద పండితుల ఆధ్వర్యంలో దూప దీప నైవేద్యం లతో గణనాధునికి కొలుస్తున్నారు. పిన్నలు పెద్దలు మహిళలు పూజలు చేస్తూ భక్తి ప్రపత్తులతో కొలుస్తున్నారు.ఏడాది లో ద్వితీయార్థం లో వచ్చిన మొదటి పండగ కాబట్టి యూత్ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు నిత్య కార్య క్రమాల్లో నిమ్మగడ్డ కృష్ణమూర్తి, బామిడి సుందరరావు, సేనాపతి సత్యం , రేగేటి ఆదినారాయణ,పట్టా శ్యామ్, అద్దుబంగి శంకరరావు ,నిమ్మగడ్డ తేజ, పొన్నాన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు ఇద్దరు గురి



**సంతబొమ్మాళి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం రాత్రి వేర్వేరు చోటల ఇద్దరు పాముకాటుకు గురయ్యారు. పాము కాటుకు గురైన పెద్ద మర్రిపాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ (18), సుగ్గువానిపేట గ్రామానికి చెందిన డేవిడ్ రాజు (9) లకు కుటుంబ సభ్యులు హుటాహుటిన నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా స్టాఫ్ నర్స్ అమర వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ నందిని ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. వాము కాటుకు గురైన వీరిద్దరూ ప్రాణాపాయం నుండి బయటపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళా, నందిని మాట్లాడుతూ పాము కాటుకు గురైన వారు తక్షణమే వైద్యులను ఆశ్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో భూత వైద్యాన్ని నమ్మొద్దని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటుకు మందులు ఉన్నాయని సూచించారు.

## రైతు విభాగం కార్యదర్శిగా రామిరెడ్డి



**సంతబొమ్మాళి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలో మండలంకు చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు ను రైతు విభాగం కార్యదర్శిగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. రామిరెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాస్, సీదిరి అప్పలరాజు, నియోజవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ లు సౌకారంతో రైతు విభాగం కార్యదర్శిగా నియమించారని తెలిపారు.

## 87వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి



**గాజువాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం రాష్ట్ర టిడిపి కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడమే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ రేషన్ కార్డులను జారి చేయడం జరిగిందన్నారు. ఏటీఎం కార్డు సైజులో క్యూఆర్ కోడ్‌తో ఉండే ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి మొదలైంది. ఈ కార్డుతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు సులభంగా పొందవచ్చు. రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి, సరుకుల పంపిణీ వేగంగా, సజావుగా జరుగుతుంది. ఈ కార్డుల వల్ల సరఫరా వ్యవస్థ వేగవంతం కావడమే కాకుండా, మోసాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్,బొడ్డా సన్యాసి, దాల్లయ్య, జాన్ రమేష్, తుట్టా పైడిరాజు,బొడ్డేటి దేముళ్ళు,ఆదినారాయణ, సుందర్ సునీల్, సచివాలయం సిబ్బంది, రేషన్ డిపో డీలర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఓ ఐ తక్షణమే రద్దు చేయాలి



**గాజువాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ లో యాజమాన్యం ప్రకటించిన 46 విభాగాల ఈఓఐ తక్షణమే రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ప్రభుత్వ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ యాజమాన్యాలు ప్రకటించిన ఈఓఐ లను వ్యతిరేకిస్తూ స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు"బైక్ ర్యాలీ" నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదని పదేపదే చెబుతున్న స్టీల్ యాజమాన్యం ప్రకటించిన ఈఓఐ లను సమర్థించడం ఉత్తరాంధ్ర ప్రజలకు తీరని అన్యాయమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నేడు నగరంలోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ లో వాస్తవ పరిస్థితులను వారికి విన్నవించడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. స్టీల్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాల వల్ల స్టీల్ ప్లాంట్ లో అస్తవ్యస్త పరిస్థితి నెలకొన్నాయని వారు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి స్టీల్ కార్మికుల ఆవేదన లను పరిష్కరించే దిశగా తగిన చర్యలు చేపట్టే విధంగా ఆదేశించాలని వారు కోరారు. స్టీల్ కార్మికులు పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చడంలో యాజమాన్యం వైఫల్యం చెందింది. తద్వారా నేడు ఉత్పత్తికి అనునిత్యం అంతరాయాలు కలుగుతున్నాయని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చడంలో సహకరించాలని వారు అభ్యర్థించారు. అలాగే కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలను సౌకర్యాలను కల్పించే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గిరిజనుల అభివృద్ధికి దోహదపడాలి



**నందిగాం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** గిరిజనుల అభివృద్ధికి గ్రామ సచివాలయ ఉద్యోగులు మండల స్థాయి అధికారులు తోడ్పాటు అందించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి అన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఆది కర్మయోగి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సున్నా నాలుగు ఏడు ఏడాదికి నిర్దేశించిన గిరిజనుల అభివృద్ధికి ఆది కర్మయోగి కార్యక్రమానికి మండలంలోని హర్ష బాడ పంచాయతీ సవరలింగుపురం గ్రామం ఎంపిక చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో రాజారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి సోమేశ్వరరావు, పలువురు ఉద్యోగులు, నాయకులు గిరిజనులు, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**నందిగాం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** మండలం కొత్త అగ్రహా రం గ్రామానికి చెందిన బొందేటి తులసయ్య పై కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ చిన్నారావు తెలిపారు బి ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుండేటి తులసయ్య మరియు సోల దాలయ్య గ్రామంలో ఉన్న చెరువు వద్ద ఇద్దరూ గురువారం కొట్లాడుతున్నారు. దీంతో బాలయ్యకి తులసయ్య కొట్టగా బాలయ్యకి చిన్న చిన్న గాయాలు అవ్వగా పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తులసయ్య పై ఏ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీకాకుళం గర్వించదగ్గ చిత్రం "బార్బరిక్"

### బాహుబలి కట్టప్ప సత్యరాజ్



**శ్రీకాకుళం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం గర్వించదగ్గ చిత్రం "బార్బరిక్" అని, ప్రముఖ నటులు బాహుబలి కట్టప్ప సత్యరాజ్ తెలిపారు. స్థానిక కిన్నెరా థియేటర్ ఆవరణలో బార్బరిక్ చిత్రం ప్రదర్శించబడుతుంది. ఇందులో భాగముగా చిత్ర యూనిట్ ఈ రోజు శ్రీకాకుళం ప్రజలను కలుసుకోవాలనే ఆకాంక్షతో కిన్నెరా థియేటర్ కు చేరుకుంది. త్రిబనాధరి బార్బరిక్ తెలుగు చిత్ర బృందంలో దర్శకుడు మోహన్ శ్రీవత్స శ్రీకాకుళం వాసని, ఇంత మంచి చిత్రం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. నిర్మాతలు విజయపాల్ రెడ్డి అదిధాల, మారుతీ టీమ్ ఉత్పత్తి, ఇన్ఫ్యూషన్ బ్యాండ్ సంగీతం, ఎడిటర్ మార్తాండ్ కె.వెంకటేష్, కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీ, సత్యం రాజేష్ మరియు ఉదయభానుతో సహా తారాగణం అందించారని, చిత్రం కుటుంబమంతా కలిసిచూడదగ్గ చిత్రమని అన్నారు. అనంతరం పత్రికా సమావేశంలో సత్యం రాజేష్ చిత్ర విసేసాలను పంచుకుంటూ, శ్రీకాకుళం జిల్లాకు, నాకు ఆత్మీయ బంధం ఉందని, శ్రీకాకుళం కళాకారులకు వేదికన్నారు. అనంతరం కిన్నెరా థియేటర్అధినేత, చిత్ర యూనిట్ బృందానికి ఘనంగా సత్కరించారు. నగరంలో కట్టప్ప అభిమానులు, సత్య రాజేష్ అభిమానులు, స్థానికులు కట్టప్ప, రాజేష్ లతో ఫోటోలు దిగటానికి పోటీపడ్డారు.

## అరుకు ఘాట్ రోడ్డులో బోల్తా కొట్టిన కారు



**అనంతగిరి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** అరుకు అందాలను తిలకించిడానికి విశాఖపట్నం గాజువాక కు చెందిన అయిదు గురు స్నేహితులు స్విఫ్ట్ ap39ut5495 కారులో అరుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో అనంతగిరి మండలం డముకు సమీపములో 6 వ నే.మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది కారులో వున్నా ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం



**అనంతగిరి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఈరోజు తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడ దినోత్సవం కార్యక్రమాన్ని అనంతగిరి మండలం చిలకలగడ్డ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగింది తెలుగు భాష గొప్పతనం గురించి తెలుగు వాడుక భాష (వ్యవహారిక భాష,) పితామహుడు గిడుగు రామ్మూర్తి గారు తెలుగు భాషను అభివృద్ధి కి చేసిన కృషిని వివరించడం జరిగింది. అలాగే క్రీడ దినోత్సవం పురస్కరించుకుని హాకీ హీరో మాంత్రికుడు ధ్యాన్ చంద్ సింగ్ గురించి విద్యార్థులకు వారి ప్రతిభాలను వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధనోపాధ్యాయుడు గుప్తా పాఠశాల సిబ్బంది శెట్టి లక్ష్మణరావు %ా% రాంబాబు కిలో డొంబు జి పరశురాం పి శేఖర్ ఓ లక్ష్మీనారాయణ జి గంగ ప్రసాద్ జి కన్యాకుమారి ఎం మత్స్యరాజు బీబీ రంభమణి పి గోవిందరావు ఉమామహేశ్వరరావు ప్రభావతి పీబీ వినోద్ పాల్గొన్నారు..

## ఆశ్రమ ఉన్నత పాఠశాలలో
## దాహం కేకలు 300మందికి ఒకటే బోరు

**అనంతగిరి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం గ్రామం ఆశ్రమఉన్నత పాఠశాలలో సుమారు 300మంది విద్యార్థులు కలరు. ఈ విద్యార్థులకు వసతి సౌకర్యం త్రాగునీరుకు సరిపడా మంచి నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఆనారోగనికి గురవుతున్నారు. ఉపాధ్యాయులు సొంత నిధులతో చేతు బోరును మరమ్మత్తులు చేయించిన ఫలితం శూన్యం సూర్య ప్రతినిధి పాఠశాలను సందర్శించగా బురద నీళ్లను మంచి నీళ్లుగా వాడుతున్న విద్యార్థులు ఇప్పటికి అయిన సంబంధిత అధికారులు మంచి నీళ్ల బోరు వేయించి విద్యార్థుల ఆరోగ్యం కాపాడాలని పలువురు కోరుచున్నారు.

## ఏజెన్సీలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు
### ముమ్మరంగా వరి నాట్లు



**చింతపల్లి, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావం తో మన్య ప్రాంతం లో విస్తారం గా వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరి రైతులు ముమ్మరంగా వరినాట్లలో మునిగిపోయారు. మన్యంలో ఎక్కడ చూసినా వరి పొలాల్లో గిరి రైతులు వరినాట్లు వేస్తూ, అదేవిధంగా మరికొంతమంది జొన్న తోటల్లో జొన్నపొత్తులు విరుస్తూ, వేరుశెనగ సేకరిస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్న మయ్యారు. రాబోవు రెండు మూడు రోజులు ఇదే వాతా వరణం కొనసాగే అవకాశం ఉండడంతో వరినాట్లను త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో గిరి రైతులు నిమగ్నమై ఉన్నారు.

## నాలుగు కేజీల గంజాయి పట్టివేత



**డుంబ్రిగుడ, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** ఒడిశా రాష్ట్రం నుంచి అరకు మీదుగా విశాకు తరలించే గంజాయి పట్టుడిందని స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపారు. మండలంలోని జైపూర్ కూడలిలో వాహనాల తనిఖీలు చేపడుతుండగా ఒడిశా నుంచి అరకువైపూ వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. జైపూర్ కూడలిలో రెండు ద్విచక్ర వాహనాల్లో గంజాయితో పట్టుబడిన ఆరుగురు ముద్దాయిలను అదుపులో తీసుకున్నామని చెప్పారు. ఆరుగురు ముద్దాయిల నుంచి నాలుగు కేజీల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి విలువ సుమారు 20వేలు ఉంటుందని చెప్పారు. నిందితులపై కేసు నమోదు. చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## 66వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**గాజువాక, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 66 వార్డులో శుక్రవారం వార్డు ఇంచార్జి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తూ పేదల మధ్యతరగతి ప్రజల పక్షాన అవినీతి లేని పాలన సుపరిపాలన అందించాలని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శీను ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందని వార్డు టిడిపి ఇన్చార్జి, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ తెలిపారు. 66 వార్డు సీతారాం నగర్, అజిమాబాదు ప్రాంతాల్లో ఉన్న డిపోలో ఉన్న ప్రజలకు స్మార్ట్ కార్డులను మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, స్వర్ణపుడి సత్యనారాయణ, వార్డు మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి , వార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంగుడి జగదీశ్వరరావు, సాయిరాం మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారత మహిళల క్రికెట్ జట్టుకు
## ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్‌న్యూస్)



విశాఖ ఏసీఏ స్టేడియం వేదికగా ఈనెల సెప్టెంబర్ 30 నుంచి వుమెన్ వరల్డ్ కప్ -2025 పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇండియన్ వుమెన్ క్రికెట్ టీమ్ జట్టుకి శుక్రవారం వైజాగ్ లో ఓ ప్రైవేట్ హోటల్ అతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు ఇండియన్ వుమెన్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తో పాటు టీమ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో భారతీయ మహిళల సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తో క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ప్లేయర్స్ హర్లీన్ , ప్రతీకా కాసేపు సరదా మాట్లాడారు.

## జీవీఎంసీలో 7 గురికి పర్యవేక్షకులుగా పదోన్నతి

– విధులను బాధ్యతతో నిర్వహించండి

: నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఆగస్టు 29, మేజర్‌న్యూస్** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో సీనియర్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహిస్తున్న 7 గురు సిబ్బందికి జీవీఎంసీ పర్యవేక్షకులుగా పదోన్నతి పత్రాలను అందించడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో పర్యవేక్షులుగా పదోన్నతి పొందిన 7గురు సిబ్బందికి పదోన్నతి పత్రాలను జీవీఎంసీ అదనపు కమిషనర్ బి.వి. రమణమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు తో కలిసి అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ప్రతి ఒక్కరు ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించి జీవీఎంసీకి మంచి సేవలను , పేరు ప్రఖ్యాతులు తేవాలని, మీరు పని చేసేది ప్రజలతో మేమేకం అయ్యే ఉద్యోగం అయినందున ఒక ఉద్యోగిగా కాకుండా సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని పదోన్నతి పొందిన కె. శ్రీనివాస్, కె.గణేష్, టి. సత్యవేణి, పి. అప్పలనాయుడు, డి. రామతల్లి, బి. సన్యాసిరావు, ఎన్. సంతోష్ కుమార్ లకు మేయర్ సూచించి వారిని అభినందించారు.

## జె.కె హై స్కూల్‌లో
## తెలుగు భాష దినోత్సవం

– ప్రిన్సిపల్ ఆర్.వి జయకుమార్



**ఆరిలోవ, ఆగస్టు 29, మేజర్‌న్యూస్:** జె.కె.హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జె. కె. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ మాట్లాడుతూ అమ్మ , నాన్న అనే పిలుపులో అనురాగం ఉంటుందని , మాతృ భాషను తల్లి భాషతో పోల్చుటలో గల తియ్యదనం మరి ఎందులో కానరాదని , మనదేశ చరిత్ర , సంస్కృతి , సాంప్రదాయ తెలుసు కోవడంలో మాతృబాష ద్వారానే సులభంగా అర్థమవుతుందని తెలిపారు . 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పద్యములు , సామెతలు , పొడుపు కథలు అలరించారు. 9వ తరగతి విద్యార్థులు తెలుగు భాష తియ్యధనం అనే పాటను దేవిశ్రీ , భార్గవి , వైష్ణవి , వర్షిణి , తనూజ , శృతి నృత్య రూపంలోఆలపించారు. చదువు విలువ అను లఘు నాటిక ను 7 , 9 వ తరగతి విద్యార్థులు మణికంఠ , నరసింహామూర్తి , రిత్విక్ , వంశీ ,జస్వంత్ ప్రదర్శించారు. 6 , 9వ తరగతి విద్యార్థులు మహ విష్ణుస్తోత్రం ఆలపించారు. ఏక దంతాయ పాట కు వైష్ణవి , దేవిశ్రీ, ఉజ్జవల్ వినాయకుని వేషధారణ లో నృత్యం ప్రదర్శన పాటలు ,నృత్యరూపకం,అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కె. లక్ష్మణ్ , కె.అనిల్ కుమార్ , ఏ. సత్యశ్రీ, ఎన్. కృష్ణకుమారి , ఎస్. పద్మ , టి. సాయికుమార్ , సెల్వ్ పాల్గొన్నారు .